



సమావేశంలో మాట్లాడుతున్న గౌస్ దేశాయి

ప్రజా సమస్యలు పరిష్కారానికి...

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయి

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రజలు నిరంతరం ఎదుర్కొంటూ పోరాడుతున్న సమస్యలు పరిష్కారం కావాలంటే, ప్రజాతంత్ర హక్కులు రక్షించబడాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయి కోరారు. సోమవారం గోనెగండ్లలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.నరసింహులు అధ్యక్షతన ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన గౌస్ దేశాయి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు మాట్లాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల హక్కులకు ప్రధాన ఆటంకం కలుగుతున్నాయని తెలిపారు. నేటి పరిస్థితుల్లో హక్కుల రక్షణ కోసం నికరంగా నిలబడి మాట్లాడే అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఉద్యోగానికి రాజీనామా చేసి, ఉద్యోగుల సమస్యలతో పాటు శ్రామిక వర్గ పోరాటాలకు, సామాజిక పోరాటాలకు అండగా నిలుస్తున్న పోతుల నాగరాజు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారని తెలిపారు. పోతుల నాగరాజుతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మార్చి 13 దాకా మరింత పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామన్, చంద్రపాల్, ఎపిడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు ఖాజా, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా, వీరన్న, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బతకన్న, స్కావెంజర్ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవదాసు, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు మారేసు, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం మండల నాయకులు రంగన్న, దేవరాజు, ప్రజా సంఘాల మండల నాయకులు బాబు, రామకృష్ణ, అక్బర్, జిక్రియ, ఉసేని మరో 40 మంది పాల్గొన్నారు.

మది నిండుగ.. పిల్లల పండగ

- అట్టహాసంగా ప్రారంభమైన కర్నూలు బాలోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్/క్రైం

కర్నూలు బాలోత్సవం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో తొలి రోజు పిల్లల పండగ కన్నులపండువగా సాగింది. తొలుత మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత కళ్యాణమ్మ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను డిఇఒ రంగారెడ్డి, బాలోత్సవం జెండాను రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య ఆవిష్కరించారు. ఉత్సవంలో వివిధ పాఠశాలల నుంచి దాదాపు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కళ్యాణమ్మ కళావేదికపై జానపద, నృత్యాలు, లఘు నాటిక పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా పాండురంగయ్య, సక్కిరి భాస్కర్, బతుకన్న వ్యవహరించారు. సత్యనారాయణ రెడ్డి కళావేదికపై ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణలతో చిన్నారులు అలరించారు. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ రచయిత, కవి ఎలమర్తి రమణయ్య, నటరాజ్ నృత్య కళాశాల గాజుల నారాయణస్వామి వ్యవహరించారు. వీటితో పాటు విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.



నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు

నైపుణ్య ప్రదర్శనకు మంచి వేదిక - డిఇఒ రంగారెడ్డి

బాలోత్సవం ప్రారంభం సందర్భంగా కళ్యాణమ్మ కళావేదికపై కర్నూలు బాలోత్సవం అధ్యక్షులు బడే సాహెబ్ ఆధ్వర్యంలో ప్రారంభ సభ నిర్వహించారు. డిఇఒ రంగారెడ్డి మాట్లాడుతూ... చాలా మంది పిల్లలు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు వీలు లేకుండా పోతోందని, నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇది మంచి వేదికని తెలిపారు. బాలలకు ఇష్టమైన వాటిని ప్రదర్శించడం, ఇతర ప్రదర్శనలు తిలకించడమే బాలల ఉత్సవం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లలు ఉల్లాసంగా ఉంటారన్నారు. ఆడుతూ నేర్చుకోవడం ద్వారా చక్కగా నేర్చుకోవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, దానికి సహకరించడం అవసరమని చెప్పారు. బాలోత్సవం దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ... పిల్లలకు ఒత్తిడి లేకుండా చదువుకునే అవకాశం కల్పించాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారన్నారు. ఒక ఆటవిడుపుగా బాలోత్సవం ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని కొత్త జిల్లాల్లోనూ, మండలాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడుతూ... పాఠాల నుంచి విశ్రాంతికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. అన్ని పోటీలు ఒకే చోట జరగడం అరుదని, ఆ అవకాశం ఇక్కడ దక్కిందని చెప్పారు. పాఠశాలలోని వందల మందిలో ఇక్కడి వచ్చిన అందరూ విజేతలేనన్నారు. విద్యార్థులందరూ తమలో ఉన్న కళపై శ్రద్ధ పెట్టి మరింత నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ... నగరంలో ఆటలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు మైదానాలు తక్కువ అయిపోయాయని, ఇది మంచి వేదిక అని తెలిపారు. ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు పివిబి.సుబ్బయ్య మాట్లాడుతూ... కళ్యాణమ్మ విద్యను ప్రోత్సహించే వారని, ఆమె పేరుతో వేదిక ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, మాంటిస్సోరి ఇండస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీనాక్షి విల్సన్, కర్నూలు బాలోత్సవం కార్యదర్శి జెఎన్.శేషయ్య, కన్వీనర్లు కెంగార మోహన్, ఎంపి.బసవరాజు, కమిటీ సభ్యులు ఎస్ఎం.జయరాజు, టి.నరసింహా పాల్గొన్నారు.

బాలోత్సవంలో నేడు...

కర్నూలు బాలోత్సవంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వక్తృత్వ, జానపద గీతాలాపన, దేశభక్తి గీతాలాపన పోటీలు నిర్వహించనున్నారు. పోటీలన్నీ ముగిసిన అనంతరం పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నారు. పోటీల్లో విజేతలకు మెమొంటోలు బహూకరించనున్నారు.



మాట్లాడుతున్న అమరావతి బాలోత్సవం కార్యదర్శి రామరాజు



కళ్యాణమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిఇఒ

జగనన్న తోడు రుణాలు మంజూరు చేయండి

- బ్యాంకర్లకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

జగనన్న తోడు పథకం కింద నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జగనన్న తోడు పథకం కింద రుణాల మంజూరు పై జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం కింద ఆరవ విడత రుణాలు మంజూరుకు సంబంధించి ఆయా బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 10493 మందికి, పట్టణ ప్రాంతాల్లో 19542 మందికి జగనన్న తోడు పథకం కింద రుణాల మంజూరుకు లక్ష్యంగా ర్ణయించామన్నారు. బ్యాంక్లకు దరఖాస్తులను త్వరితగతిన పంపించాలని, మంజూరు ప్రక్రియను పర్యవేక్షించేందుకు 9 బ్యాంకులకు 9 మంది నోడల్ అధికారులను నియమించమన్నారు. వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లుగా గైడెన్స్ ప్రకారం రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట నారాయణ, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డిఆర్‌డిఎ ఎపిడి, మెప్మా పిడి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

పని ప్రదేశంలో మౌలిక వసతులు కరువు...

- ఆందోళనలో ఉపాధి కూలీలు

- రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలను ఆదుకోవడంలో విఫలం

ప్రజాశక్తి-పత్తికొండ

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించాలన్నదే ముఖ్య ఉద్దేశం. ఉపాధి కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఉన్నచోటనే పనులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని చట్టాన్ని రూపొందించాయి. పత్తికొండ మండలంలో 15 గ్రామపంచాయతీలకు ఉపాధి హామీ పథకం 13,266 జాబ్ కార్డు గాను 26,754 ఉపాధి కూలీలు ఉన్నారు. మండలంలోని 2022-2023 సంవత్సరానికి గాను 13,266 జాబ్ కార్డు 107 కుటుంబాలు మాత్రమే వంద రోజులు పని దినాలను పూర్తి చేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రోజుకు 3261 ఉపాధి కూలీలు పనులను వెళ్తున్నారు. 15 గ్రామ పంచాయతీలకు గాను పత్తికొండలో అత్యధికంగా ఉపాధి ఉపాధి కూలీలు పనులకు వెళ్తున్నారు. అతి తక్కువగా చక్రాల గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి కూలీలు వెళ్తున్నారు. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎండ తీవ్రతకు ఉపాధి కూలీలు వడదెబ్బ తగులుతుందేమో అని భయాందోళన చెందుతున్నారు. ఉపాధి అధికారులు పనిచేసే ప్రదేశంలో పట్టాలు, తాగునీరు ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఎక్కడ కూడా ఉపాధి కూలీలకు అందిన దాఖలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తున్నా కూలీలకు అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలను సరాసరి వేతనం రూ.257 ఇస్తున్నామని చెబుతున్నా కొందరికి మాత్రమే వస్తుంది. మిగతా కూలీలకు రూ.200 వేతనం చెల్లిస్తున్నారు. ఉపాధి కూలీలు ఆవేదనను అధికారులు అర్థం చేసుకోవడం లేదు. పనిచేసిన 15 రోజులకే ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలి.



పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి

- వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సురేంద్ర



పత్తికొండ పట్టణంలోని ఉపాధి కూలీలపై ఉపాధి అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే పనిచేసే ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. లేని పక్షంలో ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.

స్థానిక సంస్థల మండలి బరిలో ముగ్గురు అభ్యర్థులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

స్థానిక సంస్థల శాసనమండలి స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాన్ని అధికార పార్టీ ఏకగ్రీవం చేసుకునేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. వైసిపి అభ్యర్థి డాక్టర్ మధు సూదన్, స్వతంత్ర అభ్యర్థులు మోహన్ రెడ్డి , భూమా వేణుగోపాల్ రెడ్డిలు బరిలో నిలిచారు. సోమవారం సాయంత్రం వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండడంతో ఏ ఒక్క అభ్యర్థి కూడా ఉపసంహరించు కోలేదు. మార్చి 13న ఈ స్థానానికి పోలింగును నిర్వహిస్తారు. అధికార వైసిపి అభ్యర్థిగా డాక్టర్ మధుసూదన్‌తో పాటు సర్పంచుల సంఘం మద్ద తుతో మోహన్ రెడ్డి, భూమా వేణుగోపాల్ రెడ్డి పోటీలో నిలిచారు. ఈ మేరకు ఎన్ని కల రిటర్నింగ్ అధికారి రామ సుందర్ రెడ్డి ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ప్రకటించారు.

5 లోపు ఇంటి పన్ను 100 చేయాలి : ఇఒఆర్‌డి

ప్రజాశక్తి-సి బెళగల్ :మండలంలో వచ్చే నెల 5 లోపు ఇంటి పన్ను సేకరణ 100శాతం చేయాలని ఇఒఆర్‌డి సందీప్ సంబందించిన సిబ్బందికి ఆదేశించారు. సోమవారం యనగండ్ల, కొండాపురం గ్రామాల్లో సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా పంచాయతీలలో పన్నులు ఒక భాగమని అభివృద్ధికి ఈ నిధులు దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా దృష్టి సారించాలని తెలిపారు.



పల్లెలు నాడునేడు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

'పల్లెలు నాడు నేడు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-పత్తికొండ : పత్తికొండ గ్రంథాలయంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన కమలా కళా నికేతన్ సాహితీ సంస్థ 37వ వార్షకోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రచయిత్రి రామలింగమ్మ జ్యోతి ప్రజ్వలనతో వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. కవి, రచయిత సవ్వప్ప గారి ఈరన్న రచించిన 65వ పుస్తకం 'పల్లెలు నాడు నేడు' అనే పుస్తకాన్ని ఈశ్వర రెడ్డి ఆవిష్కరించారు. డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు వెంకటేశ్వర యాదవ్ సమీక్షించారు. విశ్రాంత మండల రెవెన్యూ అధికారి షేక్షావలి, వారి సతీ మణి అమీనాబీకి ఈ పుస్తకాన్ని అంకితమిచ్చారు. కొత్తపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ సమాజంలో నైతిక మానవతా విలువలు, సామాజిక చైతన్యం కలిగించే సాహిత్యం నేడు చాలా అవసరమని అన్నారు. నేటి యువ రచయితలు ఆదిశగా కృషి చేయాలని కోరారు. సాహితీ సంస్థ స్థాపించి, స్వయంగా రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ తెలుగు భాష పరిరక్షణకు 37 సంత్సరకాలంగా కృషి చేస్తున్న ఈరన్నను అభినందించారు. రచయిత నల్లారెడ్డి , అనేక మంది కవులను, రచయితలను, రంగస్థల నటులను తన సంస్థ తరుపున ఘనంగా సన్మానించారు. ఈశ్వరప్ప, రవికుమార్, రంగన్న, కాశిమ్ శెట్టి, పులయ్య, ఉమాపతి, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

మైనర్లు డ్రైవింగ్ చేయడం శిక్షార్హం : ట్రాఫిక్ డిఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మైనర్లు వాహనాలను నడపడం ట్రాఫిక్ రూల్స్‌కు విరుద్ధమని అలా చేస్తే శిక్షార్హులవుతారని కర్నూలు ట్రాఫిక్ డిఎస్‌పి నాగభూషణం అన్నారు. కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు డిఎస్‌పి ఆధ్వర్యంలో కర్నూల్ ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలపై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కర్నూలు నగరంలోని రాజ్‌విహార్ సెంటర్లో మోటారు వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ , డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 32 మంది మైనర్ల పై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ. 42,190 జరిమానా విధించామన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, త్రిబుల్ రైడింగ్ వెళ్లకూడదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని,హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వలన నష్టాల గురించి కర్నూలు ట్రాఫిక్ డీఎస్పీ వివరించారు.ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. అంతే కాకుండా మైనర్లతో ఇంకెప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించ బోమని ప్రతిజ్ఞ చేయించారు.



కర్నూలు రాజ్ విహార్ సెంటర్‌లో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి నాగభూషణం

లౌకిక ప్రజాతంత్ర వాదులతో కలిసి పని చేస్తాం

ఆవాజ్ జిల్లా కమిటీ తీర్మానం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భవిష్యత్తులో లౌకిక ప్రజాతంత్ర వాదులతో కలిసి పని చేయాలని ఆవాజ్ కమిటీ తీర్మానించిందని, మైనార్టీ నివాస ప్రాంతాల్లో వారి స్థితిగతులపై సర్వే నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి అందరిని ఐక్యం చేయాల్సిన అవసరం ఉందని ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ఎ.సుభాన్ అన్నారు. ఆదివారం అవాజ్ కమిటీ కర్నూలు జిల్లా రెండవ మహాసభలో పది మండలాల నుండి సభ్యులు చర్చల్లో పాల్గొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలపై దాడులే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దేశ ప్రజలందరినీ సమదృష్టితో సమాన భావంతో పాలన చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం కుల, మతాలను రెచ్చగొట్టి దేశ ప్రజల మధ్య చీలిక తెస్తుందన్నారు. రాబోయే కాలంలో లౌకిక ప్రజాతంత్ర వాదులతో కలసి పనిచేయాలని జిల్లా వ్యాప్తంగా అవాజ్ కమిటీ విస్తరణకు జిల్లా మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నదన్నారు.

జిల్లా నూతన కమిటీ: గౌరవ అధ్యక్షులుగా షేక్.అబ్దుల్ జబ్బర్ ఉమ్రి, అధ్యక్షులుగా మొహమ్మద్ ముస్తఫా (కోడుమూరు), ఉపాధ్యక్షులుగా పి.ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎం.భాష (సి బెలగల్), ఉస్మాన్ (కర్నూల్ న్యూ సిటీ), ఖాజా హుస్సేన్(కౌతాళం) ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా షేక్ అబ్దుల్ సుభాన్, కార్యదర్శులుగా ఎస్ఎండి.షరీఫ్ (కర్నూల్ ఓల్డ్ టౌన్), మహమ్మద్ రఫీ(కర్నూలు న్యూ సిటీ), మహమ్మద్ (ఓర్వకల్), అజీంఖా (ఆదోని), జిల్లా కమిటీ సభ్యులుగా బాబుభాయ్, రవూఫ్, ఇస్మాయిల్, ఇలియాజ్, నాసిర్, షంషీర్, మహమ్మద్ రఫీ(కర్నూలు మండలం), ఇసాక్ (కౌతాళం), హుస్సేన్ (ఓర్వకల్), మహమ్మద్ (కోడుమూరు), తాజ్ మహమ్మద్ (పత్తికొండ), మస్తాన్‌వలి (దేవనకొండ), రహమాన్ (పెద్దకడుబూరు), గౌస్,నవాజ్ (కోసిగి)అలీ భాష (గూడూర్) లతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.





అధ్యక్షులు ముస్తాఫా, ప్రధాన కార్యదర్శి ఎస్ఎ.సుభాన్

మహాసభ తీర్మానాలు : అవాజ్ కమిటీ జిల్లాలోలోని అన్ని మండలాలకు విస్తరించాలని, మైనార్టీల స్థితి గతులపై సర్వే చేయాలని, లౌకికవాదులతో కలిసి మతోన్మాదాన్ని ఎండగడుతూ సదస్సులు నిర్వహించాలని ఆవాజ్ జిల్లా కమిటీ తీర్మానించింది. అవాజ్ సభ్యులకు రాజకీయ సామాజిక చైతన్య క్లాసులు నిర్వహించాలని, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏడాదిలో ఏదో ఒక నెల రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. మహాసభ జయప్రదం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడి సహాయం చేసిన దాతలకు మహాసభ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎండి.షరీఫ్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఉలిందకొండ కంకర కార్మికులు

కంకర కార్మికులకు పని కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో కంకర పని చేస్తున్న కార్మికులకు పనులు కల్పించి కొత్త వేతన ఒప్పందం అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. సిఐటియు కల్లూరు మండల కార్యదర్శి మధు అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్ ఎదుట కంకర కార్మికులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ఉలిందకొండ గ్రామంలో దాదాపు 200 కుటుంబాల కార్మికులు కంకర పని చేస్తూ కూలి పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ప్రతి రెండేళ్లకోసారి వేతన ఒప్పందం చేసుకుంటారన్నారు. ఈసారి కొత్త వేతన ఒప్పందం కొరకు ప్రయత్నించారని కానీ యాజమాన్యులు కంకర క్రషింగ్ మిషన్లను ఆపివేసి వీరికి పని లేకుండా చేశారన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రెండేళ్లకోసారి వేతనం పెంచాల్సిన యజమానులు వేతనం పెంచకుండా పనులు కల్పించకుండా కార్మికులను పస్తులు ఉంచడం సరైనది కాదన్నారు. 200 కుటుం బాలకు ఉపాధి చూపించడం కోసమే మైనింగ్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం తరపున కంకర క్రస్సింగ్ యజమానులకు మైనింగ్ ఇచ్చా రన్నారు. కంకర క్రషింగ్ యజమానులు వారికి పని లేకుండా చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. అధికారులు జోక్యం చేసుకొని వెంటనే పనులు ప్రారంభించా లన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని యజమానులు కార్మికుల మధ్య చర్చలు జరిగేలా చూసి న్యాయం చేయాలన్నారు. లేకపోతే భవిష్య త్తులో ఆందోళనలో మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కంకర కార్మికుల సంఘం నాయకులు మద్దయ్య, రంగస్వామి, పత్తి కొండ శేఖర్, హరి, వెంకటేశ్వర్లు,నరసింహులు,పూలరంగడు, లింగన్న, రామ్మూర్తి పాల్గొన్నారు.

స్థానిక హమాలీల కడుపు కొట్టొద్దు: సిఐటియు

ప్రజాశక్తి- సి బెళగల్

సివిల్ సప్లయి కార్మికులే ఎత్తడం దించడం జరగాలన్న ప్రభుత్వ ఆలోచన సరైనది కాదని స్థానిక హమాలీల కడుపుకొట్టే యత్నాలు వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం తగదని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ అన్నారు. సోమవారం స్థానిక హమాలీ కార్మికులతో వెళ్లి తహసీల్దార్ శివశంకర్ నాయక్ కు వినతిని అందజేసి చర్చలు జరిపారు. సివిల్ సప్లయి గోడౌన్ నుండే నేరుగా ఎత్తి హమాలీలు ఆయా ప్రాంతాలకు వెళ్లి దించడం స్థానిక కార్మికుల కడుపుకొట్టడమేనన్నారు. సివిల్ సప్లయి కు నేరుగా ప్రభుత్వం ఎత్తు, దించు చార్జీలు వేయడం మంచిదే అయినా ఆపేరుతో కార్మికుల మధ్య గొడవ పెట్టడం సహించరానిదని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని హమాలీలు పాల్గొన్నారు.

నాణ్యతగా ఉంటే తప్పనిసరిగా తీసుకుంటాం

- పౌరసరఫరాల డిఎం షర్మిల



రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - చిప్పగిరి

రైతుల దగ్గర ఉన్న జొన్నలు నాణ్యతగా ఉండి, ఆ రైతు వివరాలు ఈకేవైసీ, రైతు భరోసా కేంద్రంలో ఈ-క్రాపు నమోదయి ఉంటే ఆ ధాన్యాన్ని తప్పనిసరిగా తీసుకుంటామని కర్నూలు పౌర సరఫరాల శాఖ డిఎం షర్మిల, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎఒ ఆనంద్ తెలిపారు. నగరడోనా గ్రామంలో గత రెండు రోజుల క్రితం రామదుర్గం, నగరడోనా గ్రామాలకు చెందిన ఏడుగురు రైతులు దగ్గర రూ.2970లతో 230 క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు చేశారు. సోమవారం ఆ రైతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. జొన్నలు నాణ్యతగా ఉండేలా రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం బాగుంటేనే మళ్లీ ప్రభుత్వం ప్రజలకు పౌర సరఫరాల శాఖ ద్వారా అందజేస్తుందని తెలిపారు. డబ్బులు ఆలస్యం అవుతాయనే సందేహం ఏ ఒక్క రైతుకు కూడా అవసరం లేదన్నారు. ఆధార్ కార్డు, పాస్ పుస్తకం సరైన పేర్లతో ఉండాలన్నారు. ఆధార్ కార్డులో ఒక పేరు ఉండి, బ్యాంకు పాస్ పుస్తకంలో ఇంకోలా పేరు ఉంటేనే సమస్య వస్తుందని తెలిపారు. రైతులు గమనించి పూర్తి సమాచారంతో ఉండాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ నసీరిన్, విఆర్ఒ కిష్టప్ప, విఒఎ సునీత, లింగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు సహకారమందిస్తాం

- వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసిన జైభీమ్ యూత్



ట్యాంకును ప్రారంభిస్తున్న విజయ్ జేస్ రాజ్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో తమ వంతుగా ప్రజాసేవకు సహాయ కార్యక్రమాలు చేపడతామని జై భీమ్ యూత్ నిర్వాహక కార్యదర్శి విజయ్ జేస్ రాజ్ (చిన్న) తెలిపారు. సోమవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని రేణుకాంబ హోటల్ వెనుక భాగంలో కొత్తగా తాగునీటి సేకరణ కోసం ఏర్పాటు చేసిన ట్యాంకును కాలనీ పెద్ద రంగ ఆధ్వర్యంలో చిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.60 వేల వ్యయంతో ఈ ప్రాంతంలో నీటి సమస్యను పరిష్కరించేందుకు నీళ్ల ట్యాంకును ఏర్పాటు చేసినట్లు వివరించారు. త్వరలోనే న్యూ గాంధీనగర్‌లోనూ, క్రాంతి నగర్‌లోనూ నీటి సమస్య పరిష్కారం కోసం బోర్లు వేసి ట్యాంకు నిర్మిస్తామని తెలిపారు. అలాగే క్రాంతి నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో త్వరలోనే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వాటర్ ట్యాంకు ఏర్పాటుతో నీటి సమస్య పరిష్కారమైందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. జై భీమ్ యూత్ సభ్యులను శాలువాతో సన్మానించారు. జై భీమ్ యూత్ సభ్యులు హుస్సేని, మాస్టర్ కేశవ్, నర్సప్ప, రవి, శివ, మహేష్, ప్రేమ్, శాంతి, నాగేంద్ర పాల్గొన్నారు.

నిరంతరం పేదలకు ఆర్‌డిటి సంస్థ అండగా...

- నగరడోనాలో ఆర్‌డిటి సంస్థ కట్టిన 25 ఇళ్ల గృహ ప్రవేశం



ఆర్‌డిటి సంస్థ వారికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

ప్రజాశక్తి - చిప్పగిరి

ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఆర్‌డిటి సంస్థ పేదలకు నిరంతరం అండగా నిలబడుతుందని ఆర్‌డిటి ఆర్‌డి రామేశ్వరి, ఎటిఎల్ హనుమంతప్ప, మండల కోఆర్డినేటర్ లింగారెడ్డి తెలిపారు. నగరడోనా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆర్‌డిటి సంస్థ వారు 25 ఇళ్లను నిర్మించి ఇచ్చారు. సోమవారం ఫాదర్ ఫెర్రర్ యాజమాన్యం అయిన 45 మంది సభ్యులతో వైభవంగా గృహ ప్రవేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులందరూ వారికి పూలమాలలు వేసి, మేళ తాళాలతో నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. కాలనీ అంతా పండగ వాతావరణం నెలకొంది. సర్పంచి భర్త నాగేంద్ర, ఎమ్మెస్ ఎస్‌టిఎల్ వెంకటేశులు, శీను, గంగాధర్ పాల్గొన్నారు.

కండీషన్ లేని బస్సులు - ప్రయాణికుల అవస్థలు

ఆదోని : కండీషన్ లేని బస్సులు మార్గమధ్యంలో నిలిచిపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు పేర్కొంటున్నారు. సోమవారం పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న మార్కెట్ యార్డు ఎంట్రెన్స్ వద్ద ఆదోని డిపోకు చెందిన బస్సు తిమ్మారెడ్డి బస్టాండ్ నుంచి ప్రయాణికులతో ఉరుకుందకు వెళ్తుండగా ముందు వెళ్తున్న ఆటోను వెనుక భాగాన బస్సు ఢీకొట్టడంతో ఆటో వెనక భాగం డామేజ్ అయింది. ఆటో డ్రైవర్ బస్సు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగారు. ఆర్‌టిసి బస్సు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆదోని మార్కెట్ యార్డుకు రైతులు వేరుశనగ, పత్తి తదితర పంటలను అమ్మేందుకు వాహనాల్లో తీసుకొస్తుండగా ఈ ఘటనతో రైతులు, వాహనదారులు, ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు స్పందించి కండీషన్ ఉన్న బస్సులను నడిపి ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని, లేకపోతే ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే అవకాశముందని పలువురు పేర్కొంటున్నారు.

ప్రశ్నించే వారినే శాసన మండలికి పంపించాలి

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రశ్నించే వారినే శాసన మండలికి పంపించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న పట్టభద్రులను కోరారు. సోమవారం స్థానికంగాను, మండలంలోని చిలుకలడోన, కలుదేవకుంట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసనమండలికి బీసీ నాయకులు పోతుల నాగరాజును, ఉపాధ్యాయ నియోజకవర్గ నుంచి ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కత్తి నరసింహారెడ్డిని శాసనమండలికి పంపాలని కోరారు. ప్రలోభాలకు గురి కాకుండా విద్యావంతులు ఆలోచించాలని సూచించారు. ప్రతేడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని చెప్పి మాట తప్పి నిరుద్యోగులను మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రం నుంచే శాసన మండలిలో పిడిఎఫ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజాసంఘాల నాయకులు జయరాజు, రంగయ్య, అనిల్, ప్రాణేష్, రంగప్ప, రాజు, తాయప్ప పాల్గొన్నారు.



మంత్రాలయంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కౌతాళం : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య కోరారు. కౌతాళంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజా సమస్యలతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడే వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు. రైతు సంఘం మండల కన్వీనర్ ఈరన్న, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కౌతాళంలో ప్రచారం నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆలూరు : పిడిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు కోరారు. ఆలూరులో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణస్వామి మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఉపాధ్యాయ సమస్యలపై, పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు, భృతి కూడా కల్పించాలని ప్రభుత్వాలపై దశలవారీగా ఆందోళన చేశారని తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి పెద్దల సభకు పంపించాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి షాకీర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, గోపాల్, గోవర్ధన్ పాల్గొన్నారు.



ఆలూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మిల్టన్‌లో ఉత్తేజ భరితంగా సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హైస్కూలులో సోమవారం కరస్పాండెంట్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ ఆర్.మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వపు విద్యార్థి, డాక్టర్ అవినాష్ చౌదరి మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు అంటారుగాని రేపటి శాస్త్రవేత్తలు కూడా కావాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందిస్తాయన్నారు. రూపొందించిన ప్రదర్శనలు మానవాళికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. అనంతరం నమూనాలు తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. సిఇఒ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, ఐసి.సుశీల పాల్గొన్నారు.



నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రాష్ట్రంలో వైసిపి సెక్షన్లు...

- రౌడీయిజం ప్రదర్శించిన సిఐని సస్పెండ్ చేయాలి
- డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

రాష్ట్రంలో పోలీసులు ఐపిసి సెక్షన్లు కాకుండా వైసిపి సెక్షన్లను అమలు చేస్తున్నారని టిడిపి నాయకులు మండిపడ్డారు. కేంద్ర మాజీ, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులే వైసిపి నేతలతో కలిసి రౌడీయిజం ప్రదర్శించడం సరికాదని తెలిపారు. అనంతపురం జిల్లా కదిరి పట్టణంలో ఆలయ వీధుల్లో ఆక్రమణల తొలగింపు వివాదంలో కదిరి పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి, పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చేలా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో పోలీసులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా బైఠాయించిన టిడిపి నాయకులపై సిఐ మధు వైసిపి వర్గీయులతో కలిసి హల్ చల్ చేసి మీసం మెలేసి, తొడగొట్టి రెచ్చగొట్టారని తెలిపారు. మహిళా కౌన్సిలర్ సుధారాణి పట్ల బూతు పురాణంతో పాటు, టిడిపి మైనార్టీ నాయకులు ఫర్వీన్ భాను, మరికొందరి మహిళలపై లాఠీచార్జి చేయడం దుర్మార్గమని విమర్శించారు. టిడిపి నాయకులు బనవాసి ఆది నారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివ కుమార్, టిడిపి మండల నాయకులు, కడివెళ్ల మాజీ ఎంపిటిసి పిబి.లింగన్న, మాచుమాన్‌దొడ్డి శ్రీనివాసులు, 16వ వార్డు బెస్త హనుమంతు, టిడిపి పట్టణ ఎస్సీ సెల్ నాయకులు దర్జీ మోషన్న, టిడిపి పట్టణ ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, గోరా బాషా, మహబూబ్ బాషా, మేటీ వలీ బాష, ఆఫ్ఘన్ వలి బాష, సత్తార్ పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

మహాహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S NO. 757/ 2021

మిరాపురము సైరా బాను @ సైరా రహ్మాన్ మహ్మద్
Rep by MD. నాయముర్ రహ్మాన్. ...వాది

-Vs-

మిరాపురము శామిమ్ బాను వగైరా. ...ప్రతివాదులు

3వ ప్రతివాదికి దావా సమన్లు

3.మిరాపురము అలీమ్ తండ్రి లేట్ మిరాపురము హాజీబా, R/o H.No. 78/15-1A, కృష్ణా నగర్, కర్నూలు సిటీ.

పై నంబరు దావాలో వాది ప్రతివాదులు అయిన మీ నుండి దావా ఆస్తి పై బాగా పరిష్కారము మరియు ఆస్తి రాబట్టుకొనుటకు కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో 3వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 7-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 7-3-2023

జి.మధుసుధన రెడ్డి,
వాది పరం న్యాయవాది, కర్నూలు.

మహాహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A No. 514/2022 in O.S . NO. 111/ 2012

D.S.సాయిలీల పోతివారసులు
P.మీనాక్షి మితిలేశ్వర్ రెడ్డి వగైరా.
...అర్జీదారులు(వాదులు)

-Vs-

దుగ్గిరెడ్డి సూరక్కగారి P. సాయిలీల్ వగైరా.
...రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

1,2, రెస్పాండెంట్లకు ఆర్డర్ 9 రూలు 9
C.P.C ప్రకారం నోటీసులు

1.దుగ్గిరెడ్డి సూరక్కగారి P.సాయిలీల్ భర్త P. శివ ప్రసాద్ రెడ్డి, ప్లాట్ నెం. 38, ప్రెమ్ నగర్, నంద్యాల రోడ్డు కర్నూలు.
2.M. గిరిధర్ గౌడ్ తండ్రి M. చంద్రయ్య ఇంటి నెం.77/206-22, వెంకట చలపతి నగర్, కల్లూరు ఎస్టేట్, కర్నూలు.

పై నంబరు దావా లో (వాది) అర్జీదారులు 29-1-2013 వ తేదిన డిఫాల్ట్ క్రింద త్రోసివేసిన దావాను రెస్టోర్ చేసి తిరిగి ఫైలులోకి తీసుకోమని కోరుతూ అర్జీ దారులు అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 1,2, రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 3-4-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 3-4-2023

Y. **శ్రీనివాసులు,**
అర్జీదారుల పరం న్యాయవాది,

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A No. 51/2022 in O.S . NO. 103/ 2022

కొర్రపాటి.విజయ కుమార్ వగైరా.
...వాదులు/అర్జీదారులు

-Vs-

P.ఖాజా ఖాన్ వగైరా. ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు

1,2,3,5,6 ప్రతివాదులకు దావా సమన్లు

1.P.ఖాజా ఖాన్ తండ్రి లేట్ P. మహబూబ్ ఖాన్, ఇంటి నెం.17-87, కడక్ పురా వీధీ, కర్నూలు.
2.హబీబ్ ఖాతూన్ భర్త K.MD. జబ్రుద్దిన్ ఇంటి నెం.39-7-5, K.V.R గార్డెన్, కర్నూలు.
3.హజ్మత్ ఖాతూన్ భర్త మహమ్మద్ బద్రు-ఉజ్-జామా ఇంటి నెం.39-7-5, K.V.R గార్డెన్ కర్నూలు.
5.P. సుభాన్ ఖాన్ తండ్రి లేట్ P. మహబూబ్ ఖాన్, ఇంటి నెం.17/87, కడక్ పురా వీధీ, కర్నూలు.
6.P. ఖాసద్ ఖాన్ తండ్రి లేట్ P. మహబూబ్ ఖాన్, ఇంటి నెం.17/ 87, కడక్ పురా వీధీ, కర్నూలు.

పై నంబరు దావా లో వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తిలో 1 నుండి 7 ప్రతివాదులు ప్రవేశించకుండా వాది యొక్క హక్కును భంగం కలిగించకుండా దావా దాఖలు చేస్తు షెడ్యూలు ఆస్తిపైన యాడ్ ఇంటీరిమ్ ఇంజన్క్షన్ దావా తీర్మానం అయేంత వరకు ఉత్తర్వు ఇప్పించమని కోరుతూ అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 1,2,3,5,6 రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 16-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE : Item No.1:
The open house sites (plots) bearing nos. 23,24,25,26,27,28,29,30 and 31 all are consisting at one place laid in Sy.no. 404/B2 A1 to at Kallur (V) Kallur (M), Kurnool Dt.
with common boundaries:
East : 30 feet wide road as per plan,
West: Land in Sy.no.409,
North : land in Sy.no. 402/A & 402/B,
South : Plot no.22.
Measurements of the Plots: Eastern side 288 feet,Western side : 297 feet, Northern side: 55 feet, Southern side : 62 feet.
Total Extent of the Plots.17111.25 Sq.feet or 1901.25 Sq.yards.
Item No.2: The open house sites (plots) bearing nos. 70,72,73,74 and 75 all are consisting at one place laid in Sy.no. 404/B2 A1 to at Kallur (V) Kallur (M), Kurnool Dt.
m with common boundaries:
East : 30 feet wide road as per plan,
West: 30 feet wide road as per plan
North : land in Sy.no. 402/A & 402/B,
South : Plot nos. 37 and 70
Measurements of the Plots: Eastern side 160 feet, Western side : 184 feet, Northern side: 128 feet, Southern side : 136 feet.
Total Extent of the Plots. 22704 Sq.feet or 2522 Sq.yards.
Item No.3: The open house sites (plots) bearing nos. 76,77,78,79,80,81 and 82 all are consisting at one place laid in Sy.no. 404/B2 A1 to at Kallur (V) Kallur (M), Kurnool Dt.
with common boundaries:
East : land in Sy.no. 410, West: 30 feet wide road as per plan North : land in Sy.no. 402/B, South : Plot no. 83
Measurements of the Plots: Eastern side 240 feet, Western side : 256 feet, Northern side: 60 feet, Southern side : 60 feet.
Total Extent of the Plots. 14888 Sq.feet or 1653.33 Sq.yards.
Note: The above said house site plots laid in old Sy.Nos.404/A & 404/B , Now within the Sub/Division Sy.Nos.404/B2A1 of Kallur (V) Kallur (M), Kurnool Dt.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 16-3-2023

M.R. క్రిష్ణ,
S.పాపన్న,
వాదుల పరం న్యాయవాదులు, కర్నూలు.

మహాహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P. No. 5/2023

B.చిన్న నాగమ్మ. ...అర్జీదారురాలు

-Vs-

అమర్‌నాథ్ రెడ్డి వగైరా. ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసులు

కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామము శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలకు తెలియజేయడమేమనగా, పై నంబరు I.P. లో అర్జీదారురాలు అయిన B.చిన్న నాగమ్మ తండ్రి బోయ లక్ష్మణ్ణ. ఇదివరకు చీరల వ్యాపారం ఇంటి నెం.7-248, బోయ వీధి, క్రిష్టియన్ స్కూలు ఎదురుగా గార్గేయపురం గ్రామము, కర్నూలు జిల్లా, అను ఆమె తనను దావాళీ దారురాలుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో దావాళీ అర్జీ దాఖలు చేసినది. ఇందులో ఎవరికైన అక్షేపణలు వున్న యెడల 10-4-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 10-4-2023

K. **వేణుగోపాల్ రెడ్డి,**

మహాహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A NO. 157/ 2021 in O.S NO. 757/ 2021

మిరాపురము సైరా బాను @ సైరా రహ్మాన్ మహ్మద్
Rep by MD.నాయముర్ రహ్మాన్. ...పిటీషనర్/వాది

-Vs-

మిరాపురము శామిమ్ బాను వగైరా.
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

3వ రెస్పాండెంటుకు దావా నోటీసు

3.మిరాపురము అలీమ్ తండ్రి లేట్ మిరాపురము హాజీబా, R/o H.No. 78/15-1A, కృష్ణా నగర్, కర్నూలు సిటీ.

పై నంబరు దావాలో పిటీషనర్ రెస్పాండెంట్లు అయిన మీ నుండి ఆస్తి బాగా పరిష్కారము ఇందుపైన ఆస్తి రాబట్టుకొనుటకు కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంట్లు షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా టెంపరరీ ఇంజన్క్షన్ కోరి అర్జీ దాఖలు చేసినది. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 7-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE: The House bearing no. 78/15-1A in Plot no.53 in Sy.No.750/A1A2/2C, and Sy.No. 753/A2, situated at Krishna Nagar Kurnool City within the limits of Sub-Registration and Registration Dist, Kurnool,
Bounded as follows:-
East: Plot No.54, West : Plot No.52, North: Plot No.31, South: Plot No. 20 feet Road with the following measurements:
East to West:40 feets and North to Sotuh : 60 feets.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 7-3-2023

జి.మధుసుధన రెడ్డి,
వాది పరం న్యాయవాది,

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S . NO. 103/ 2022

కొర్రపాటి.విజయ కుమార్ వగైరా. ...వాదులు

-Vs-

P.ఖాజా ఖాన్ వగైరా. ...ప్రతివాదులు

1,2,3,5,6 ప్రతివాదులకు దావా సమన్లు

1.P.ఖాజా ఖాన్ తండ్రి లేట్ P. మహబూబ్ ఖాన్, ఇంటి నెం.17-87, కడక్ పురా వీధీ, కర్నూలు.
2. హబీబ్ ఖాతూన్ భర్త K.MD. జబ్రుద్దిన్ ఇంటి నెం.39-7-5, K.V.R గార్డెన్, కర్నూలు.
3.హజ్మత్ ఖాతూన్ భర్త మహమ్మద్ బద్రు-ఉజ్-జామా ఇంటి నెం.39-7-5, K.V.R గార్డెన్, కర్నూలు.
5.P. సుభాన్ ఖాన్ తండ్రి లేట్ P. మహబూబ్ ఖాన్, ఇంటి నెం.17/ 87, కడక్ పురా వీధీ, కర్నూలు.
6.P.ఖాసద్ ఖాన్ తండ్రి లేట్ P. మహబూబ్ ఖాన్, ఇంటి నెం.17/ 87, కడక్ పురా వీధీ, కర్నూలు.

పై నంబరు దావా లో వాది 1 నుండి 7 ప్రతివాదులు ప్లెయింట్ షెడ్యూలు దాఖలా ఆస్తిలో ప్రవేశించకుండా వాది యొక్క స్వాధీనమును మరియు అనుభవమునకు భంగం కలిగించకుండా ఉండు లాగునను 2) 8 నుండి 10, 1 నుండి 7 ప్రతివాదుల పేర వ్రాసి ఇచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని రద్దు చేయకుండా 3) మరియు 8 వ ప్రతివాది ఎలాంటి రికార్డులను మార్పులు చేర్పులు చేయకుండా యధాతదంగా ఉండునట్లుగా మరియు ఎటువంట అనుమతి లేకుండా జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని రద్దు పరచకూడదని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినాడు. ఇందులో 1,2,3,5,6 ప్రతివాదులైన అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 16-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE : Item No.1: The open house sites (plots) bearing nos. 23,24,25,26,27,28,29,30 and 31 all are consisting at one place laid in Sy.no. 404/B2 A1 to at Kallur (V) Kallur (M), Kurnool Dt. with common boundaries:
East : 30 feet wide road as per plan, West: Land in Sy.no.409,
North : land in Sy.no. 402/A & 402/B, South : Plot no.22.
Measurements of the Plots: Eastern side 288 feet,Western side : 297 feet, Northern side: 55 feet, Southern side : 62 feet.
Total Extent of the Plots.17111.25 Sq.feet or 1901.25 Sq.yards.

Item No.2: The open house sites (plots) bearing nos. 70,72,73,74 and 75 all are consisting at one place laid in Sy.no. 404/B2 A1 to at Kallur (V) Kallur (M), Kurnool Dt.m with common boundaries:
East : 30 feet wide road as per plan, West: 30 feet wide road as per plan
North : land in Sy.no. 402/A & 402/B, South : Plot nos. 37 and 70
Measurements of the Plots: Eastern side 160 feet, Western side : 184 feet, Northern side: 128 feet, Southern side : 136 feet.
Total Extent of the Plots. 22704 Sq.feet or 2522 Sq.yards.

Item No.3: The open house sites (plots) bearing nos. 76,77,78,79,80,81 and 82 all are consisting at one place laid in Sy.no. 404/B2 A1 to at Kallur (V) Kallur (M), Kurnool Dt. with common boundaries:
East : land in Sy.no. 410, West: 30 feet wide road as per plan
North : land in Sy.no. 402/B, South : Plot no. 83
Measurements of the Plots: Eastern side 240 feet, Western side : 256 feet, Northern side: 60 feet, Southern side : 60 feet.
Total Extent of the Plots. 14888 Sq.feet or 1653.33 Sq.yards.
Note: The above said house site plots laid in old Sy.Nos.404/A & 404/B , Now within the Sub/Division Sy.Nos.404/B2A1 of Kallur (V) Kallur (M), Kurnool Dt.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 16-3-2023

M.R. క్రిష్ణ,



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతి

- ఆరుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- పెద్దకడుబూరు

రోడ్డు ప్రమాదంలో మండలంలోని ముచ్చుగిరి గ్రామానికి చెందిన రైతులు కురవ హనుమంతు (53), కురవ బసవ (38)లు అక్కడికక్కడే మతి చెందారు. గ్రామస్తుల వివరాల మేరకు... ఆదివారం రాత్రి గ్రామంలోని ఏడుగురు రైతులు బొలెరా వాహనంలో మిరపకాయలు వేసుకొని కర్ణాటకలోని బ్యాడికి పట్టణానికి అమ్మకానికి వెళ్లారు. బ్యాడిగి పట్టణానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో రాణి బన్నూరు దగ్గర వాహనం టైరు పగిలి బోల్తా పడింది. ప్రమాదంలో ఇద్దరు రైతులు అక్కడికక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మిగిలిన ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కర్ణాటకలోని ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ఆరు గడ్డివాములు దగ్ధం

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని గూళ్యం గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఆరు గడ్డివాములు దగ్ధమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు సిద్ధనగౌడ, మననాగౌడ, పంపియ స్వామి రకప్ప వివరాల మేరకు... గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. సుమారు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు. ప్రమాదం జరిగిన చోట చుట్టుపక్కల అధిక సంఖ్యలో గడ్డివాములు ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆలూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది.

భూమిరెడ్డిని గెలిపించాలి...

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి, ఎమ్మెల్సి బిటి.నాయుడు

ప్రజాశక్తి - మంత్రాలయం

భావితరాల భవిష్యత్తు కోసం టిడిపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు కోరారు. సోమవారం మండలంలోని చిలుకలడోనలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లా రెడ్డి అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ఉద్యోగాలు, ఉపాధి కల్పన లేదని తెలిపారు. ఏడాదికోసారి యువతకు జాబ్ క్యాలెండర్ అని చెప్పారని, ఇప్పుడు ఆ ఊసే లేదని విమర్శించా రు. శాసన మండలినే రద్దు చేయాలని కోరిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. టిడిపి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచి హనుమంతు, జిల్లా కార్యదర్శి చావిడి వెంకటేష్, వగరూరు రామిరెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, అబ్దుల్ సాబ్, సూగూరు భాస్కర్ రెడ్డి, వట్టేప్ప గారి నరసింహులు, మాలపల్లి భీమన్న ఆచారి, చంద్ర, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, నాగేష్, కృష్ణ, చిదానంద పాల్గొన్నారు. **ఆలూరు** టిడిపి కార్యాలయంలో కార్యకర్తలకు కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సి.నారాయణ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ అశోక్ మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. నాయకులు సులక్షణ రెడ్డి, మోహన్ రాజు, నర్సప్ప, కిషోర్, దేవేంద్రప్ప, జగన్నాథ, మసాలా జగన్, రాము పాల్గొన్నారు. **ఆదోని** మండలంలోని గణేకల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. టిడిపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, నాయకులు వెంకటేష్, జయరాం, సజ్జత్ హుస్సేన్, అంజి, మల్లికార్జున, వీరేష్, తేజ, షణ్ముఖ, విరుపాక్షి, రంగస్వామి, కిష్టప్ప, జెసి.బంగారయ్య, బంగారు బాబు, అయ్యన్న, ఎల్లప్ప, తాయప్ప పాల్గొన్నారు.



మంత్రాలయంలో ప్రచారం నిర్వహిస్తున్న తిక్కారెడ్డి, బిటి.నాయుడు



ఆలూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



ఆదోనిలో ప్రచారం నిర్వహిస్తున్న భూపాల్ చౌదరి

ఫేక్ ఫేసుబుక్ ఐడి క్రియేట్ చేసి పార్టీల మధ్య చిచ్చు

- ఐటిడిపి, టిఎన్‌టియుసి నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

సోషల్ మీడియా వేదికగా ఫేస్‌బుక్ ద్వారా ఆదోని టిడిపి పేరుమీద ఫేక్ ఫేసుబుక్ ఐడి క్రియేట్ చేసి, పార్టీల మధ్య, ఇతర పార్టీకి చెందిన నాయకులపై అపద్ధపు ప్రచారాలు చేస్తూ చిచ్చుపెట్టే విధంగా పోస్టులు పెడుతున్నారని ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి నాయకులు ఎస్.సజ్జాద్ హుస్సేన్, కలుబావి బోయ మల్లికార్జున, రామాంజినేయులు తెలిపారు. సోమవారం స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లోని సిఐ శ్రీరామ్‌కు ఫేక్ ఐడి క్రియేట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపిని భ్రష్టు పట్టించేందుకు కొంతమంది కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఫేక్ ఫేస్‌బుక్ ఐడి ఏర్పాటు చేసుకుని టిడిపి నాయకులు మాట్లాడుతున్నట్లుగానే ఇతర పార్టీలపై దుష్ప్రచారం చేయడమే కాకుండా నాయకుల పట్ల సోషల్ మీడియా వేదికగా కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. అలాంటి కుట్రదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫేక్ ఐడి క్రియేట్ చేసిన వారిని కనుగొన్నామని, త్వరలో వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఫిర్యాదు స్వీకరించిన సిఐ శ్రీరామ్ స్పందిస్తూ... ఫేక్ ఐడి క్రియేట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాయకులు అంజు గాంధీ, విజయ్, వీరేష్, చాంద్, షణ్ముఖ, తేజ, రామాంజి, రవి, ఉరుకుందు పాల్గొన్నారు.



సిఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

గ్రామస్తుల చందాలతో రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - దేవనకొండ

జిల్లాలోని ప్రసిద్ధి చెందిన గద్దెరాళ్ల మారెమ్మ దేవర ఉత్సవాలు మార్చి 14 నుంచి మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్తులు గుంతలమయమైన మట్టి రోడ్డుకు చందాల రూపంలో వసూలు చేసి మరమ్మతులు చేపట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. పల్లె దొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో నిధులు లేకపోవడంతో మట్టి రోడ్డుకు మరమ్మతులు ప్రజా ప్రతినిధులు చేపట్టలేకపోయారు. గ్రామస్తులు, భక్తుల సౌకర్యార్థం, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చందాలు సేకరించి పత్తికొండ - కర్నూలు రహదారి మధ్యలోని మారెమ్మ స్టేజి నుంచి ఉన్న మట్టి రోడ్డుకు రెండు కిలోమీటర్ల పొడవునా ట్రాక్టర్లతో గరుసు వేయించి రోలర్‌తో తిప్పి, ట్యాంకర్లతో నీటిని వేయించారు. మట్టి రహదారికి మరమ్మతులు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం, ఇబ్బందులు లేకుండా ఉందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



మట్టి రోడ్డుకు నీటిని వేస్తున్న గ్రామస్తుడు

లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలి

- న్యూ ఆంధ్ర మోటార్ ట్రక్కర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రవాణా రంగంలో సమస్యలను పరిష్కరించి, లారీ యజమానులను ఆదుకోవాలని న్యూ ఆంధ్ర మోటార్ ట్రక్కర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఉన్న స్పందన కార్యక్రమంలో తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం వినతిపత్రం అందజేసేందుకు వచ్చిన అసోసియేషన్ నాయకులను సచివాలయంలో ఇవ్వాలని అధికారులు సూచించారు. దీంతో రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్నకు నాయకులు వినతిపత్రం అందజేశారు. త్రైమాసిక పన్నులను, డీజిల్ ధరలను తగ్గించాలని కోరారు. వన్‌నేషన్ వన్ ట్యాక్స్ ద్వారా రోడ్డు ట్యాక్స్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రవాణా కిరాయిని కిలోమీటరు ప్రకారం గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి జిల్లాకూ ఒక డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. లోడింగ్, అన్‌లోడింగ్‌లో జాప్యం జరిగితే లారీ ఓనర్‌కు వెయిటింగ్ ఛార్జీలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని స్టేట్‌హైవేలను, ఇతర రోడ్ల పరిస్థితిని మెరుగుపర్చాలని తెలిపారు. వ్యాపారికి, వాహన యజమానికి మధ్య ఉన్న దళారులకు లైసెన్స్‌ను తప్పనిసరి చేయాలన్నారు. రోడ్లపై డ్రైవర్లకు అధికారికంగా విశ్రాంతి పాయింట్లను ఏర్పాటుచేసి అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ట్రాఫిక్, రవాణాశాఖ అధికారుల వేధింపుల నుంచి రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు.

కవిత కూడా జైలుకే..

- మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి సంచలన వ్యాఖ్యలు

ప్రజాశక్తి- తిరుమల

మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లిన మనీష్ సిసోడియా తరహాలోనే కల్వకుంట్ల కవిత కూడా జైలుకు వెళ్తారని మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం ఆయన కుటుంబసమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాను కెసిఆర్ దోచుకున్నారని విమర్శించారు. తనపైన ఉన్న వ్యతిరేకతను మళ్లించేందుకే కెసిఆర్ భారస పార్టీ స్థాపించారని విమర్శించారు. తెలంగాణలో సంపాదించిన సొమ్మును కెసిఆర్ ఖర్చు చేస్తున్నారని దుయ్యబట్టారు. తిరుమల శ్రీవారిని టీంఇండియా మహిళ జట్టు సభ్యురాలు ప్రణవి చంద్ర కూడా దర్శించుకున్నారు.

కార్మిక సంఘాల ధర్నా భగ్నం

- బలవంతంగా నాయకుల అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి



కార్మిక సంఘాల నాయకులను బలవంతంగా వాహనంలోకి ఎక్కిస్తున్న పోలీసులు

పరిశ్రమల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని, కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను పోలీసులు భగ్నం చేశారు. పలువురి నాయకులను బలవంతంగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. పోలీసులు, ప్రభుత్వ తీరును నాయకులు తీవ్రంగా ఖండించారు. కేంద్ర కార్మిక సంఘాల ధర్నాకు పిలుపునివ్వడంతో సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద టూ టౌన్ సిఐ నాయక్ ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు.

కలెక్టరేట్ నాలుగు వైపులా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆందోళనకారులు అక్కడకు చేరుకోకుండా బందోబస్తును ఉంచారు. వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్న కార్మికులు, నాయకులు కలెక్టరేట్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకుని బలవంతంగా జీపుల్లోకి ఎక్కించి కాకినాడ పోర్టు స్టేషన్‌కు తరలించారు. రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిపే హక్కుని కాపాడాలని, జగన్ ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని, కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించమంటే అరెస్టులా? అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. పోలీజులు అరస్టు చేసినవారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్వరరావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రాజు, మహిళా నాయకులు చంద్రమళ్ల పద్మ కార్మికులు ఉన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కాకినాడ జిల్లాలో మాత్రమే కలెక్టరేట్ వద్ద ఆందోళన నిషేధిస్తూ అప్రజాస్వామిక పద్ధతుల్లో పాలన సాగుతోందని, దీనిని ప్రతిఘటిస్తామని తెలిపారు. కార్మికుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని, పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వామపక్షాలు, దళిత, ప్రజా సంఘాల నాయకులు కార్మికులకు మద్దతు తెలిపారు.

గల్లంతైన ఆరుగురూ మృతి

- ముగిసిన అంత్యక్రియలు
- మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-పొదలకూరు (నెల్లూరు)

నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తోడేరు గ్రామంలో పడవ షికారుకు వెళ్లి గల్లంతైన వారిలో ఆరుగురూ మృతి చెందారు. తోడేరు కొత్త చెరువులో పదిమంది యువకులు పడవలో ఆదివారం షికారుకు వెళ్లి గల్లంతైన విషయం తెలిసింది. వారిలో నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా..మిగతా ఆరుగురి కోసం ఆదివారం రాత్రంతా అధికారులు గాలించారు. సోమవారం ఉదయం మరోమారు గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఐదు మృతదేహాలను వెలికితీశారు. మరో యువకుడి మృతదేహం కోసం తీవ్రంగా శ్రమించారు. చెరువు మొత్తం జల్లెడవేశారు. సాయంత్రానికి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతిచెందిన వారిలో చల్లా ప్రశాంత్ (29), మన్నూరు కల్యాణ్ (27), బట్టా రఘు (23), పాటి సరేంద్ర (19), యత్తం బాలాజీ (21), అల్లి శ్రీనాథ్ (17) ఉన్నారు. ఎస్‌పి విజయరావు పర్యవేక్షణలో పొదలకూరు సిఐ సంగమేశ్వర రావు, ఎస్‌ఐ కరీముల్లా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గల్లంతైన వారు అవతల వైపు ఒడ్డుకు చేరుకొని, ఎలాగైనా తిరిగి క్షేమంగా వస్తారని ఆశిస్తూ.. ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యాయి.

మిన్నంటిన రోదనలు

పడవలో షికారుకు వెళ్లి ఒకేసారి ఆరుగురు మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. చేతికి అందివచ్చిన కొడుకులు మరణించడంతో తల్లిదండ్రుల ఆక్రందనలు మిన్నంటాయి. గ్రామంలోని శ్మశన వాటికలో ఆరుగురికి అంత్యక్రియలు నిర్వహించారు. కేరళలో అధికారిక పర్యటనలో ఉన్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఈ సమాచారం తెలియగానే వెంటనే బయల్దేరి ఆదివారం అర్ధరాత్రికి తోడేరుకు చేరుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఇంధన సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు
- ఎపిఇఆర్‌సి ఛైర్మన్‌కు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంధన సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)కి సోమవారం లేఖ రాశారు. ఇంధన, విద్యుత్ కొనుగోలు ఖర్చుల సర్దుబాటు ఛార్జీల నిబంధనలు మార్పుపై ప్రజల సూచనలు, అభ్యంతరాలు చెప్పారని నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. ఇంధనం, విద్యుత్ కొనుగోళ్లలో పెరిగిన ఖర్చుల ఆధారంగా వినియోగదారుల అభ్యంతరాలు తీసుకోకుండా ఏకపక్షంగా ప్రతినెలా వినియోగదారుల నుంచి యూనిట్‌కు రూ.50 పైసలు చొప్పున వసూలు చేయటానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రకారం వచ్చే ఏడాదిలో రూ.3,425 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.2,900 కోట్లు వసూళ్లు చేస్తున్నారని, టారిఫ్ వివిధ రూపాల్లో పెంచి వినియోగదారులపై భారాలు మోపుతున్నారని తెలిపారు. తాజా సవరణ వల్ల ఏకపక్షంగా పంపిణీ సంస్థలు ప్రజలకు తెలపకుండానే ఛార్జీలు వసూలు చేసుకునే అధికారం దఖలు చేయబడుతుందని అన్నారు.

బహిరంగ విచారణ జరిపి, సమాచారాన్ని ప్రజల ముందు ఉంచుతారనే నమ్మకం లేదని పేర్కొన్నారు. ఖర్చులు పెరిగాయనే సాకుతో సర్దుబాటు ఛార్జీల భారాన్ని వినియోగదారులపై ప్రతినెలా వేయటానికి నిబంధనలను సవరించడం గర్హనీయమని తెలిపారు. తెలంగాణ యూనిట్‌కు 30 పైసలు నిర్ణయిస్తే రాష్ట్రంలో 50 పైసలు నిర్ణయించడం దారుణమని అన్నారు. సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల విధానమే సరికాదని, ప్రజలకు తగిన సమాచారం చెప్పకుండా, పారదర్శకత లేకుండా ఇష్టారాజ్యంగా ప్రతిపాదిస్తున్నారని విమర్శించారు. సరైన విచారణ జరపకుండా, ప్రజల అభ్యంతరాలను గుర్తించకుండా అధిక భారాన్ని మోపటానికి అనేక సందర్భాల్లో అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ విద్యుత్, ఇతర సబ్సిడీతో అందించే విద్యుత్‌కు అయిన ఖర్చులను కూడా ప్రభుత్వం భరించకుండా వినియోగదారులపైనే భారం మోపుతుందని తెలిపారు. ఈ సర్దుబాటు ఛార్జీల ప్రమాదాన్ని ప్రజలు, వినియోగదారులు గుర్తించి ఎదుర్కోవాలని, ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు.


కర్నూలు బాలోత్సవం ప్రారంభ సభలో మాట్లాడుతున్న డిఇఒ రంగారెడ్డి

కర్నూలులో బాలోత్సవం ప్రారంభం

- నైపుణ్యాల ప్రదర్శనకు మంచి వేదిక : డిఇఒ రంగారెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లా మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో సోమవారం బాలోత్సవం ప్రారంభమైంది. తొలిరోజు పిల్లల పండుగ కన్నులపండుగగా సాగింది. మొత్తం 1200 మంది విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. తొలుత మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత కల్యాణమ్మ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను డిఇఒ రంగారెడ్డి, బాలోత్సవం జెండాను రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి పుల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రారంభ సభలో డిఇఒ రంగారెడ్డి మాట్లాడుతూ పిల్లలు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇది మంచి వేదికని తెలిపారు. బాలలకు ఇష్టమైన వాటిని ప్రదర్శించడం, ఇతర ప్రదర్శనలు తిలకించడమే బాలల ఉత్సవమని అన్నారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ పిల్లలకు ఒత్తిడి లేకుండా చదువుకునే అవకాశం కల్పించాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. జానపద, క్లాసికల్ నృత్యాలు, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణతో చిన్నారులు అలరించారు. చిన్నారులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు పివిబి సుబ్బయ్య, యుటిఎస్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, కర్నూలు బాలోత్సవం కార్యదర్శి జెఎన్ శేషయ్య, కన్వీనర్లు కెంగార మోహన్, ఎంపి బసవరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళల మృతి

ప్రజాశక్తి - చేబ్రోలు (గుంటూరు జిల్లా)

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం పాలైన ఘటన గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా చుండూరు మండలం దుండుపాలెం నుండి 11 మంది కూలీలు ఆటోలో చేబ్రోలు మండలం నారాకోడూరులో చిక్కుడు కాయల కోతకు సోమవారం ఉదయం బయలుదేరారు. వేరొక వాహనం జనరేటర్‌తో తెనాలికి వెళుతోంది. చేబ్రోలు మండలం గరువుపాలెంలోని చాణక్య పాఠశాల సమీపంలో జనరేటర్‌కు ఏర్పాటు చేసిన లింకులు ఊడిపోవడంతో ఆ వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కూలీల ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో నుజ్జునుజ్జయింది. అందులోని పిట్టు వెంకట రమణ (46), తుమ్మ సామ్రాజ్యం (30) అక్కడికక్కడే మరణించారు. మరో తొమ్మిదిమందికి గాయాలపాలయ్యారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను వడ్లమూడిలోని డివిసి హాస్పిటల్‌కు తరలించారు. జె మరియమ్మకు తీవ్ర గాయాలవడంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. జనరేటర్‌ను తరలిస్తున్న వాహన డ్రైవర్ కంకణాల నాంచారయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేబ్రోలు ఎస్‌ఐ కె ఆనంద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా క్షతగాత్రుల్లో కొందరిని తొలుత తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా సిఎం పర్యటన నేపథ్యంలో అక్కడ వైద్యం వీలవదని డివిసి ఆస్పత్రికి తరలించారు.

నేడు ప్రపంచ టైలర్స్ డే

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



నేడు టైలర్స్‌డే జరుపుకుంటున్న టైలర్స్ అందరికీ శుభాకాంక్షలు. నలుగురు సిఎంలకు బట్టలు కుట్టిన ఘనత మా బిటి.ఎన్ టైలర్స్‌ది. 1960 నుంచి మాఈరోజు ప్రపంచ టైలర్స్ డే జరుపుకుంటున్న టైలర్స్ అందరికీ టైలర్స్ డే శుభాకాంక్షలు. 1960 నుంచి మా బిటిఎస్ షాపు టైలర్స్ కొనసాగుతుంది. ఒక మనిషిని పర్ఫెక్ట్ గా చూపించాలంటే కేవలం టైలర్స్ వల్లే సాధ్యం అని బిటిఎన్ టైలర్స్ ప్రస్తుత నిర్వాహకుడు బిటిఎన్ నాగేష్ తెలిపారు. రెడీమేడ్స్ దుస్తులు వచ్చినా, సాంకేతిక పెరిగి మనుషులు కుట్టకుండా మిషన్లతో కుట్టినా టైలర్స్‌కు ఉండే ప్రాధ్యాన మాత్రం ఉంది. అనేక గిట్టుబాటు కావడం లేదని ఈ వృత్తిని వదులుకుంటున్నారు. కొందరు టైలర్ వృత్తిని ఒదలకుండా కుటుంబాలను పోషించుకునే వారు ఇంకా చాలామంది ఉన్నారు. టైలర్స్ అందరికీ మరో మారు టైలర్స్ డే శుభాకాంక్షలులు

బిజెపి రాష్ట్ర కార్యాలయం ఎదుట 'ఆప్' నిరసన

- తిరుపతిలో సోము వీర్రాజు కాన్వాయ్ అడ్డగింత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో / తిరుపతి బ్యూరో

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన విద్యాశాఖ మంత్రి మనీశ్ సిసోడియాను సిబిఐ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ.. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం ఎదుట ఆమ్ ఆద్మీ పార్టీ సోమవారం నిరసన వ్యక్తం చేసింది. రాష్ట్ర కన్వీనరు పోతన వెంకట రామారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసోడియాను తక్షణమే విడుదల చేయాలని ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న 11 మంది ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, నగరంలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సోము వీర్రాజుకు చేదు అనుభవం

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకు తిరుపతిలో చేదు అనుభవం ఎదురైంది. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు ఆయనను అడ్డుకున్నారు. తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాల కార్యకర్తలు బైరాగిపట్టెడలోని బాబూ జగ్జీవన్‌రావు పార్కు నుంచి రాఘవేంద్ర నగర్‌లోని బిజెపి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ సోము వీర్రాజుకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లారు. ఇంతలోనే బిజెపి నేతలు ఆప్ కార్యకర్తల ప్లకార్డులు, జెండాలు, బ్యానర్లు చించేశారు. దీంతో సోము వీర్రాజు కాన్వాయిని ఆప్ కార్యకర్తలు అడ్డగించారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.


ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు మద్దిలేటి, షరీఫ్

నాగరాజు గెలుపు మేధావుల మలుపు సిఐటియు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజును అత్యధిక మెజార్టీతో మేధావి వర్గం గెలిపించాలని సిఐటియు నగర నాయకులు మద్దిలేటి కోరారు. సోమవారం ఎర్రగురుజు, పెద్ద మార్కెట్, ఖాల్లా ప్రాంతాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా మద్దిలేటి మాట్లాడారు. మేధావులు ఆచితూచి, నిరుద్యోగులకు ఉపాధి కోసం, పరిశ్రమల ఏర్పాటు కోసం, ఖాళీ పోస్టుల భర్తీ కోసం, పెరిగిన ధరలు తగ్గించాలని, ముఖ్యమైన డిమాండ్లతో తమ వాణి వినిపించగల శక్తి, సామర్థ్యం కలిగిన పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. ఆవాజ్ నగర కార్యదర్శి ముహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి జీవోను, ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న విధానాలను బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రాంతాలలో కూడా మద్దతు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం బిల్లులకు మద్దతిచ్చే వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి, ఎమ్మెల్సీగా డాక్టర్ పోతులనాగరాజుకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర బాబు, వెంకటేశ్వర్లు, శివ మత్తయ్య, ఆర్. రాజు పాల్గొన్నారు.

ఇఎస్ఐ వారి స్పెషల్ సర్వీసెస్ ఫోర్ట్ నైట్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్


మాట్లాడుతున్న ఇఎస్ఐ బ్రాంచి మేనేజర్

ఇఎస్ఐ వారి స్పెషల్ సర్వీసెస్ ఫోర్ట్ నైట్ కార్యక్రమాన్ని ఈనెల 24 నుండి మార్చి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఇఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ డి.ప్రభావతి తెలిపారు. సోమవారం ఇఎస్ఐసి ఫోర్ట్ నైట్ స్పెషల్ సర్వీసెస్ మాంటిస్సోరి స్కూలు ఏ క్యాంపులో ఇఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ , ఇపిఎఫ్ వారితో కలిసి సువిధ సమాగం 'నిధి ఆప్కే నికత్ 2.0' నిర్వహించామన్నారు. అందులో భాగంగా పాల్గొన్న ఇఎస్ఐ చందాదారులకు , సభ్యులకు సందేహాలను నివృత్తి చేశామన్నారు. ఇలాంటి ప్రాయోజిత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అక్కడి ప్రజలు, ఇఎస్ఐ చందాదారులు ఇఎస్ఐ హెడ్ ఆఫీస్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ , పట్టభద్రుల శాసనమండలి స్థానాల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక కర్నూలు భవనంలో ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రగతి నివేదికను ఎస్‌టియు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా తిమ్మన్న మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల కాలంలో విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కత్తి నరసింహారెడ్డి కృషి చేశారన్నారు. మరోసారి ఆయనకు మద్దతు ఇవ్వాలని ఉపాధ్యాయ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోకారి రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు ఈ సన్మూర్తి, రాష్ట్ర కార్యదర్శి సి.నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి టికె. జనార్దన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఐ. రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



బాలికలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కర్నూలు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్‌ఐలు, సిఐలు వారి సిబ్బంది కలిసి 2023 సంవత్సరంలో ఫిబ్రవరి 25,26 వ తేదీలలో స్కూల్స్, కాలేజీలలో యువతకు పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా యువతి యువకులు మొబైల్ అప్లికేషన్స్ వాట్సప్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిని విరివిగా వాడుతున్నారని అన్నారు. వాటిని ఉపయోగించేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేనియెడల వారికి తెలియకుండానే వారిపైన కేసులు నమోదవుతున్నాయన్నారు. ఎవరైనా వ్యక్తులు సోషల్ మీడియా ద్వారా చైల్డ్ ప్రోనోగ్రఫీకి సంబంధించి అసభ్యమైన వీడియోలను, ఫోటోలనుట్రాన్స్‌మిట్ చేసినట్లయితే వారి పైన నిఘా ఉంచి 67 బిఐటి యాక్ట్ కింద కేసులు నమోదవుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 212 కేసుల్లో సుమారు 8,400 మంది పైన సైబర్ ట్రిప్‌లైన్ రిపోర్ట్స్ ద్వారా కేసులు నమోదయ్యాయన్నారు. కర్నూలు జిల్లా పరిధిలో సుమారు 120 మంది మీద కేసులు నమోదయ్యాయన్నారు. చాలామంది అమాయకులు తెలిసి తెలియక ఈ సోషల్ మీడియా ద్వారా సైబర్ క్రైమ్స్‌లో చిక్కుకుంటున్నారని తెలిపారు. దీనిపైన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా యువతీ యువకులు అదేవిధంగా చిన్నపిల్లలు మొబైల్ అప్లికేషన్స్ వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు అవగాహన కలిగించామన్నారు. దిశా డిఎస్‌పి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో సిఐలు కళా వెంకటరమణ, లక్ష్మయ్యలు పర్యవేక్షించారు.

రైతుబంధు అమలు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని అమలు చేయాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె.బలరాం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ప్రజా పరిరక్షణ సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జోక్యం చేసుకుని, రైతు బంధు పథకం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు డేవిడ్ రవికుమార్, పురుషోత్తం, శివమణి, ఎం.రవికుమార్, రాంచరణ్, నర్రా రాఘవరెడ్డి, గ్రామపెద్దలు రైతులు, నాగన్న, రామసుబ్బారెడ్డి, సూర్య కిరణ్ కుమార్, శ్రీరాములు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డిఎస్‌సి 2018 ఉపాధ్యాయులందరికీ వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ఎపి ఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా నాయకులు జిబి.రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులందరికీ త్వరగా వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అందుకు ఆయన స్పందిస్తూ ఎస్‌టిఒలకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

రేషన్ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మండలంలోని ఈ తాండ్రపాడు గ్రామంలో రేషన్ బియ్యంతో పాటు ఇతర వస్తువులను పంపిణీ చేయాలని సిపిఎం కర్నూలు మండల కార్యదర్శి పిబి.హుస్సేనయ్య సర్పంచి బాలపీర డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో ఈ తాండ్రపాడు గ్రామస్తులతో కలిసి ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ నెల రోజులు గ్రామంలో కార్డుదారులకు నిత్యవసర వస్తువులను సరఫరా చేయలేదన్నారు. రేషన్ బియ్యం పంపిణీ చేసే ఎండియు వాహనం రాకపోవడం మూలంగా కార్డుదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే రేషన్ పంపిణీ చేపట్టకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు. కార్డుదారులకు రేషన్ పంపిణీకు ఇబ్బంది లేకుండా చూడాలని డిఎస్ఒను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మునిస్వామి, తెలుగు చాపల శాలన్న , రాముడు, రహిమతుల్లా, సాయిబాబా, మధు, ఎల్లమ్మ, పద్మమ్మ పాల్గొన్నారు.

మినీ గోకులం డబ్బులు ఎందుకివ్వరు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో మినీ గోకులం డబ్బులు రైతులకు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పులపాలు చేసిందని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం, మినీ గోకులం రైతుల పోరాట కమిటీ అధ్యక్షులు రామంజులు నాయక్ అన్నారు. సోమవారం కర్నూలులోని సిఆర్‌భవన్ లో మినీ గోకులం, ఊరూరా పశుగ్రాసం రైతులు జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిడిపి పాలనలో మినీ గోకులం,ఊర పశుగ్రాసం పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం మంచిదని అధికారులు రైతులను ఒప్పించి పశువులకు షెడ్లు నిర్మించుకోవాలని చెప్పారు. ఒక షెడ్డు కు ఆరు పశువులు ఉండాలని, రైతులు అప్పులు చేసి షెడ్లు నిర్మించారని, ప్రతి ఊరికి పశుగ్రాసం అందించాలని పశుగ్రాసం పెంచమన్నారు. రైతులు కష్టపడి బోరుబావుల దగ్గర గడ్డి పెంచారని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు డబ్బులు విడుదల చేయకుండా టిడిపి పథకాలన్నీ అటకెక్కించారన్నారు. చివరకు రైతులు, బలి పశువులయ్యారన్నారు. రైతులపై కక్ష సాధింపు ధోరణి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ జెడిఎను సంప్రదించినా ప్రయోజనం కనిపించడం లేదన్నారు. త్వరలో సంతకాల సేకరించి కరపత్రాలు వేసి ఉద్యమాన్ని ఉధతం చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కమిషనర్‌ను కలవాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయా మండలాల రైతు నాయకులు పాల్గొన్నారు.

కాలేజీల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

– ఉమ్మడి జిల్లాల్లో ఇంటర్మీడియట్ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుండి 2000 నుండి 3000 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. అని ఆర్‌విఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్ఐఒ గురువయ్య శెట్టికివారు కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాల్లో ప్రవేట్ కార్పొరేట్ కళాశాలలో ఎలాంటి ల్యాబ్ సౌకర్యం లేవన్నారు. జిల్లాలో నారాయణ చైతన్య కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ఎన్ఎంఎస్ఎస్ పరీక్ష తుది 'కీ' విడుదల


ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇటీవల జరిగిన నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్షిప్ అర్హత పరీక్ష తుది 'కి' విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షల విభాగం వెబ్‌సైట్‌లో ఈ కీ పొందపరచినట్లు ఆయన పేర్కొన్నారు.

భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ని బలపరచండి : టిడిపి

ప్రజాశక్తి -వెల్దుర్తి

తెలుగు దేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డిని బలపరచాలని టిడిపి మండల అధ్యక్షులు బలరామ్ గౌడ్ అన్నారు. సోమవారం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలలో భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శివ శంకర్ రెడ్డి, మెకానిక్ నారాయణ, వీరభద్రుడు, హరి, వీర, శశి, రఘులు పాల్గొన్నారు.



నందనవనంలా 'నారపురెడ్డి కుంట'

- తీర్చిదిద్దుతున్న గ్రామీణ నూతనీకరణ సంస్థ (విఆర్‌ఒ)
- 60 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం
- ఆదివాసి చెంచు కుటుంబాల్లో ఆనందం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఆధునిక సమాజానికి దూరంగా నల్లమల అడవిలో కనీస మౌలిక సదుపాయాలు పక్క గృహాలు, తాగునీరు, విద్య, వైద్యంకు నోచుకోక అనాగరికంగా బతుకుతున్న నారపరెడ్డి కుంట చెంచుగూడెంను విఆర్‌ఒ (గ్రామీణ నూతనీకరణ) స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వంగల ఏక నరసింహారెడ్డి హుండాయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్, ఐటిడిఎ, ఎపిఎంఐసి ప్రభుత్వ అధికారుల సహకారంతో చెంచుల జీవితాలలో నూతన వెలుగు రేఖలు నింపుతున్నారు. చెంచు కుటుంబాలతోనే మమేకమై పండ్లతోటల పెంపకాన్ని ప్రారంభించారు.

బండి ఆత్మకూరు మండలం చిన్న దేవలాపురం మజరా గ్రామం అతి ప్రాచీన చెంచుగూడెం నారపరెడ్డి కుంట గూడెంలో తరతరాల నుండి దాదాపు 60 నుండి 70 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగించే చెంచులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నల్లమల అటవీ ప్రాంతాన్ని గుండ్ల బ్రహ్మేశ్వరం వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా ప్రకటించడంతో వారి జీవనం అగమ్యగోచరంగా తయారయింది. ఈ పరిస్థితుల్లో చెంచు కుటుంబాలకు విఆర్‌ఒ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగల ఏక నరసింహారెడ్డి అండగా నిలిచారు. ఉన్నత విద్యను అభ్యసించిన నరసింహారెడ్డి మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ చెంచుల జీవన స్థితిగతులపై పిహెచ్‌డి చేసి డాక్టరేట్ పొందారు. ఆయన నారపురెడ్డి కుంట చెంచులతో కలిసి వారికి ప్రభుత్వం ఇచ్చిన భూములను పరిశీలించారు. 50 కుటుంబాలకు గాను 31 మంది రైతులకు 60 ఎకరాలు కేటాయించారు. ఈ భూములు సాగుకు నోచుకోక బీడుగా మారాయి. నరసింహ రెడ్డి రెవెన్యూ అధికారులు, అటవీ అధికారులతో సమన్వయం చేసుకుని భూముల్లో ఉన్న కంప చెట్లు తొలగించి జంగిల్ క్లియరెన్స్ చేశారు. ల్యాండ్ లెవెలింగ్ చేసి సాగుకు యోగ్యంగా తయారు చేశారు. వెంటనే పొలంలో మామిడి, జామ, నిమ్మ పండ్ల మొక్కలను నాటేందుకు చెంచులతో పాదులు తీయించారు. 60 ఎకరాల భూమిలో 6700 మొక్కలను నాటించారు. మొదట ట్యాంకర్ల ద్వారా మొక్కలకు నీళ్లు పోసి బతికించారు. ఎకరానికి 110 మొక్కలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుని, మధ్యన అంతర్ పంటలు వేయడానికి వీలుగా పండ్ల మొక్కలు నాటించారు. అనంతరం ఆరు బోర్ల ద్వారా సూక్ష్మ బిందు సేద్యం ద్వారా పైప్ లైన్లు బిగించి ప్రతి మొక్కకు నీరు అందేలా డ్రిప్ ఇరిగేషన్ సిస్టం ఏర్పాటు చేయించారు. పండ్ల తోటల రక్షణ కోసం నారపురెడ్డి కుంట గూడెం చుట్టూ చైన్ లింక్ మెస్ దాదాపు మూడు కిలోమీటర్ల మేర నిర్మించి అడవి జంతువుల నుండి రక్షణ కవచం ఏర్పాటు చేశారు. ఐదు సంవత్సరాలు ఈ పండ్ల మొక్కలను కాపాడితే ఫల సాయం వస్తుందని, దాని ద్వారా చెంచు కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన ఆకాంక్షిస్తున్నారు.



నారపురెడ్డి కుంట చెంచుగూడెం చెంచులతో కలిసి పండ్ల మొక్కలు నాటించిన విఆర్‌ఒ సంస్థ అధ్యక్షుడు నరసింహారెడ్డి

ఫలసాయం మార్కెట్ కోసం అగ్రికల్చర్ సెంటర్

పండ్ల తోటల నుంచి వచ్చే ఫలసాయాన్ని మార్కెటింగ్ చేసేందుకు వీలుగా రూ.11 లక్షల 75 వేలతో గోదాం నిర్మించారు. ఈ సెంటర్‌లో నిల్వ చేసుకోవడం, గ్రేడింగ్, మార్కెటింగ్ చేసుకోవచ్చు. దళారీల మోసం లేకుండా డైరెక్ట్‌గా మార్కెటింగ్‌కు పంపేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

చెంచు ఆదివాసీల అభివృద్ధే సంస్థ ధ్యేయం



ఆదివాసి చెంచు కుటుంబాల అభివృద్ధే విఆర్‌ఒ సంస్థ ప్రధాన ధ్యేయం. అభివృద్ధికి చెంచులు పనికిరారనే మాటకు అర్థం లేదని, వారితోనే వ్యవసాయం చేయించి ఫలసాయం పొందేందుకు కృషి చేస్తాను. ఆత్మకూరు మండలంలోని బైర్లూటి, నాగలూటి, ఇందిరేశ్వరం, మహానంది మండలంలో చెంచులక్ష్మి గూడెం చెంచుల అభివృద్ధికి కృషి చేశాం.

విఇ నరసింహారెడ్డి, గ్రామీణ నూతనకరణ సంస్థ అధ్యక్షుడు.

నరసింహారెడ్డి దొర సాయం మరువలేం



దశాబ్దాల కాలం నుండి ఆదివాసి చెంచులను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ఎవరు రాలేదు. విఆర్వో సంస్థ అధ్యక్షుడు నరసింహారెడ్డి మా జీవితాలలో వెలుగు నింపే సూర్యుడిలా మాకు దొరకడం మా అదృష్టం. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా తెలుగుగంగ ప్రధాన కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారపురెడ్డి కుంట చెరువుకు సాగునీరు అందించి ఆదుకోవాలి.

జల్లి సుంకన్న, మాజీ విడిసి, నారపరెడ్డి కుంట చెంచుగూడెం.

విఆర్‌ఒ సంస్థకు కృతజ్ఞతలు



ఆదివాసి చెంచు కుటుంబాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న విఆర్‌ఒ సంస్థ అధ్యక్షుడు నరసింహారెడ్డికి నారపురెడ్డి కుంట చెంచు గూడెం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం. గూడెంలోని కుటుంబాలు మొత్తం ఆయన చూపిన బాటలోనే పయనిస్తాం.

సంగు ఈదన్న, చెంచు యువకుడు, నారపరెడ్డి కుంట చెంచుగూడెం.



హంస వాహనంపై విహరిస్తున్న జ్వాల నరసింహ స్వామి

హంస వాహనంపై జ్వాలా నరసింహుడు

- దిగువలో వైభవంగా ధ్వజారోహణం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు సోమవారం హంస వాహనంపై జ్వాలా నరసింహ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. అహోబిల మఠం 46వ జియ్యర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవ మూర్తి జ్వాల నరసింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసిన అనంతరం మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకుల వేదమంత్రాల నడుమ అభిషేకం నిర్వహించారు. రాత్రి జ్వాల నరసింహస్వామిని సూర్యప్రభ వాహనంపై అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు.

దిగువ అహోబిలంలో : దిగువ అహోబిలంలో సోమవారం ఉత్సవాలకు ధ్వజరోహణ కార్యక్రమం నిర్వహించారు. అహోబిల మఠం పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశికన్ స్వామి సమక్షంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులు ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని కొలువు మంటపంపై ఉంచి పీఠాధిపతి పూజలు నిర్వహించిన అనంతరం గరుత్మంతుడు కొలువుదీరిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభం పైకి ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం భేరి తాటను వాయిస్తూ సకల దేవతలకు ఆహ్వానం పలికారు. రాత్రి ఉత్సవమూర్తి ప్రహ్లాద వరద స్వామిని అలంకరించి సింహ వాహనంపై కొలువుంచి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అహోబిలం మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

స్పందన వినతులను నాణ్యతతో పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్క రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలన్నారు. తిరస్కరించదలిస్తే సరైన కారణాలు విశ్లేషించి ఇవ్వాలన్నారు. ప్రతి స్పందన గ్రీవెన్స్ కూడా ఆడిట్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఇందుకోసం రెవెన్యూ, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ, హౌసింగ్, అగ్రికల్చర్, హెల్త్ తదితర శాఖల సిబ్బందిచే ఆడిట్ బృందాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయిలో కూడా క్వాలిటీ డిస్పోజల్ పెరగాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరు నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా జవాబుదారి తనంతో పరిష్కరించాలన్నారు. కొన్ని మండలాలు, సచివాలయాల అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడం వల్లే అధికంగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. ప్రతిరోజు సచివాలయంలో సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు గ్రీవెన్స్ కార్యక్రమాన్నీ నిర్వహించాలన్నారు. స్పందన సమస్యల పరిష్కారంపై ప్రతిరోజు అర్ధగంట సమయం కేటాయించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్‌ఎల్‌ఏలోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో పెండింగులో వున్న కోర్టు కేసులను నేరుగా కౌంటర్ ఫైల్ చేయకుండా జిల్లా కేంద్రంలోని పైఅధికారుల ఆమోదం తీసుకొని కౌంటర్ ఫైల్ చేయాలన్నారు. అలాగే కోర్టు ఉత్తర్వులను కూడా వెంటనే అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. వార్తాపత్రికల్లో ప్రచురిత మయ్యే వ్యతిరేక వార్తలపై కూడా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి యాక్షన్ టేక్ అండ్ రిపోర్ట్‌లు సేకరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న మహిళ

త్యాగధనులు రేనాటి సూర్యచంద్రులు

- రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ సభ

ప్రజాశక్తి - నంద్యాల

రేనాటి సూర్యచంద్రులుగా పేరుగాంచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళ రెడ్డిలు త్యాగధనులని అంతర్జాతీయ శాస్త్రవేత్త డా.కె.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రేనాటి సూర్యచంద్రులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళ రెడ్డి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణములో రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కర్నూలుకు చెందిన లలితా కళాసమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య రచించిన "రేనాటి చంద్రుడు" పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ కలియుగ దాన కర్ణుడిగా పేరుగాంచిన బుడ్డా వెంగళ రెడ్డికి దాతృత్వములో ఎవరు సాటి లేరన్నారు. రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దాన, శౌర్యవీరులను స్మరించుకోవడం మన కనీస బాధ్యతని ఉయ్యాలవాడ, బుడ్డా వెంగళరెడ్డిల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. సూరన సారస్వత సంఘం అధ్యక్షులుడా. సహదేవుడు, కళారాధన సాంస్కృతిక సంస్థ కార్యదర్శి డా.రవి కృష్ణ, నంది అవార్డు గ్రహీత పల్లేటి కులశేఖర్ ,డా. ఉదయ శంకర్‌లు ప్రసంగించారు. శ్రీశైల పబ్లిక్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో కర్నాటి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నంది రైతు సమాఖ్య ప్రతినిదులు చంద్రశేఖర్ రెడ్డి ఓబులపతి, రఫీ, కృష్ణారెడ్డి, పోచా ఈశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, కొప్పుల ప్రసాద్, శేషఫణి, నీలకంఠమాచారి, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



రేనాటి చంద్రుడు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందనలో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే చట్ట పరిధిలో పరిష్కారం చూపుతున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లాలోని బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలన్నారు. ఎక్కువగా సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు తదితర ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో దిశ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ కల్పన తదితరులు పాల్గొన్నారు.



మహిళ నుంచి వినతి స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి



రోటరీ క్లబ్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

నిజమైన సేవకు ప్రతిరూపం రోటరీ క్లబ్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నిజమైన సేవకు ప్రతిరూపం రోటరీ క్లబ్ అని రోటరీ గవర్నర్ సతీష్ బాబు, సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో 39వ జిల్లా కాన్ఫరెన్స్ సత్సంగ్ సమావేశానికి ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ నుంచి 12 మంది సభ్యులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు హరీష్ బాబు మాట్లాడుతూ రోటరీలో సాధించిన విజయాలు, సమాజానికి చేసిన సేవల గురించి వివరించారు రాయలసీమ జోన్‌లో ఆళ్లగడ్డ క్లబ్బు బెస్ట్ రోటరీ క్లబ్‌గా ప్రకటించి అధ్యక్షులు హరీష్ బాబును సన్మానించారు. ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ బెస్ట్ రోటరీ క్లబ్‌గా ఎన్నుకోబడడానికి సహకరించిన సభ్యులందరికీ అధ్యక్షులు హరీష్ బాబు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిడిజి గోపీనాథ్, శ్రీరామ్ మూర్తి, గౌరంగ్ దర్శన్ దాస్, రోటరీ క్లబ్ కార్యదర్శి దస్తగిరి రెడ్డి, సభ్యులు విజయకుమార్ ప్రముఖ న్యాయవాది శ్రీనాథ్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, సత్యం, రవి ప్రకాష్, ఎపిపి ప్రభాకర్రెడ్డి, రామచంద్రారెడ్డి, రామకృష్ణా రెడ్డి, సత్యనారాయణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

నేడు కొలిమిగుండ్ల మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షురాలు నాగవేణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారని తెలిపారు. సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ మెంబర్లు, మండల స్థాయి అధికారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆళ్లగడ్డ డీలర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా గుండా మనోహర్ (మని) తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గౌరవ అధ్యక్షునిగా తనను ఎంపిక చేసినందుకు డీలర్స్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అలాగే డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శబరిష్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా తాను అధ్యక్షుడిగా ఎన్నికవుతూ ఉన్నానని, డీలర్ల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.

నూతన పరిశోధనలతో ముందడుగు వేయాలి

- 'గురురాజా'లో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - నంద్యాల

ప్రతి విద్యార్థి నూతన పరిశోధనలు సాధించేలా అడుగులు వేస్తూ ముందుకు సాగాలని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకష్ణ డిగ్రీ పీజీ కళాశాలల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి అధ్వర్యంలో ఇంటర్ స్కూల్ సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ బ్యాంకింగ్ కోచింగ్ చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, నంద్యాల డిప్యూటీ డిఇఒ మహమ్మద్ బేగ్, మండల విద్యాశాఖ అధికారి ఎస్.బ్రహ్మం, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. నేటి సమాజంలో మార్పులు సాధించాలంటే సైన్సు పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. నూతన పరిశోధనలు చేసేందుకు సైన్స్ ఎంతో అవసరమని చెప్పారు. పాఠశాలలు నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు 230 పరిశోధనలు ప్రదర్శించారు. ప్రతి పరిశోధన అతిథులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో స్పోర్ట్స్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. సునామీ, వరదలు సంభవించినప్పుడు ఇళ్లను సురక్షితంగా ఎలా కాపాడుకోవాలన్న అంశంపై పాఠశాల విద్యార్థిని సరయు రెడ్డి చేసిన ప్రదర్శన పలువురిని ఆలోచింపచేసింది. కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్లు పి.మౌలాలి రెడ్డి, పి షేక్షావలి రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన స్నేక్ ఎకో సిస్టం : విద్యార్థులు ప్రదర్శించిన స్నేక్ ఇంపార్టెంట్ ఫర్ ఎకో సిస్టం ప్రయోగం అతిథులను ఆకట్టుకుంది. మానవ జీవన శైలిలో పాము సూచించే మంచి చెడులను విద్యార్థులు ప్రదర్శనగా చూపడంతో అతిథులు ఆనందం వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ మహమ్మద్ బేగ్

నకిలీ సర్టిఫికెట్లతో అంగన్వాడీ ఉద్యోగం

- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడు ఫిర్యాదు

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్ల మండలం గుంప్రమాన్‌దిన్నె గ్రామంలో నకిలీ విద్యార్హత పత్రాలతో అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న మహిళను విధుల నుండి శాశ్వతంగా తొలగించి, ఆమె పొందిన జీతాన్ని సైతం ఆర్‌ఆర్ యాక్టీవ్ ద్వారా రికవరీ చేయాలని ఆ గ్రామానికి చెందిన మధు సుదర్శన్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో మధు సుదర్శన్ అంగన్‌వాడీ కార్యకర్తపై ఫిర్యాదు చేశారు. అనంతరం మధు సుదర్శన్ విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న టివి నారాయణమ్మ సమర్పించిన విద్యార్హత సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీ 1974గా ఉందని, అయితే ఆమె కూతురు మండల ప్రాథమిక పాఠశాలలో చదవగా 1982లో పుట్టినట్లు రికార్డుల్లో ఉందన్నారు. ఎనిమిది సంవత్సరాలకే కూతురు ఎలా అని ప్రశ్నించారు. నకిలీ పత్రాలతో అంగనవాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తూనే మరోవైపు ఆమె భర్త లక్ష్మీనారాయణకు తప్పుడు వయసు సర్టిఫికెట్ పెట్టి ఐదేళ్లుగా వృద్ధాప్య పింఛన్ పొందుతున్నట్లు తెలిపారు. స్పందన కార్యక్రమంలో నకిలీ విద్యా అర్హత పత్రాలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పిడిని విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. తప్పుడు సర్టిఫికెట్లతో విధులు నిర్వహిస్తూ, మరో పక్క వృద్ధాప్య పింఛన్ డబ్బులు లబ్ధి పొందుతూ ప్రభుత్వ రెవెన్యూ ఆదాయాన్ని గండి కొట్టారని, ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.



నకిలీ సర్టిఫికెట్లను చూపుతున్న మధు సుదర్శన్

అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కొండమాయపల్లె గ్రామంలో ఆదివారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. సుభాన్ భాషకు చెందిన గుడిసెలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. రూ.లక్ష విలువ చేసే ధాన్యం, దుస్తులు, వంట సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. గ్రామస్తులు సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. సంఘటన స్థలాన్ని విఆర్‌ఒ మల్లేశ్వరప్ప పరిశీలించి బాధితునికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈకెవైసికి నేడు చివరి రోజు

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలో రైతులు రబీ సీజన్లో సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేసుకునేందుకు నేడు చివరి రోజు అని మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు. సోమవారం మండలంలోని సింగనపల్లె గ్రామంలో రైతులకు ఈకేవైసీ పంట నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నేడు చివరి రోజు తప్పక ఈకెవైసిపి చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రీతి ఆత్మహత్యకు కారకులను శిక్షించాలి

- ఐద్వా, ఎఐడబ్ల్యుడిఎ నాయకురాల్లు డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల

ప్రీతి ఆత్మహత్య కారకులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నిర్మలమ్మ, ఎఐడబ్ల్యుడిఎ జిల్లా అధ్యక్షురాలు షమీం బేగం, నూర్జహాన్, బేబీ, గౌసియా బేగం డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాలలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీతిని ర్యాగింగ్ చేసి వేధించిన నేరస్తుడిని చట్టపరంగా శిక్షించాలని ఐద్వా ఏఐడబ్ల్యూడిఏగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే పాణ్యంలో బిడ్డ కాపురానికి పోలేదని చెప్పి నరికి చంపిన కన్న తండ్రిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే దీనికి మద్దతుగా శివ, వినోద్, రవి, మహేష్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కూడా ఖండిస్తున్నట్లు ప్రకటించారు.



మాట్లాడుతున్న మహిళా నాయకురాళ్లు



గాజుల రసూల్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

టిడిపి నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గాజుల రసూల్ అలియాస్ సైకిల్ షాప్ భాషను మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డిలు హాస్పటల్ వెళ్ళి సోమవారం సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో పరామర్శించారు. అన్ని విధాలా కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే బిసి తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

మెస్ చార్జీలు పెంచాలి

- ఎపి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

జగనన్ గోరుముద్ద పథకం మెస్ చార్జీలు పెంచాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల మధ్యాహ్న భోజన మహిళా కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. వేతనాలు, మెస్ చార్జీలు పెంపుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 17న విజయవాడలో రాష్ట్ర నిరసన ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు నాగమ్మ, వెంకటలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం.రమేష్ బాబు పిలుపు

ప్రశ్నించే అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించండి

- ప్రజా సంఘాలు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను ఎమ్మెల్సీగా గెలిపించాలని అభ్యర్థిస్తూ ఆత్మకూరు పట్టణంలోని గరీబ్ నగర్‌లో సోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఎ.రణధీర్, సిఐటియు పట్టణ కార్యదర్శి డి. రామ్ నాయక్, పట్టణ పౌర సమాఖ్య నాయకులు వి సురేంద్రలు మాట్లాడుతూ పోతుల నాగరాజుకి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. **వెలుగోడు:** ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేసే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం, ఏపీ రైతు సంఘం నాయకులు యూసుఫ్ నాగేంద్రుడు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామదాసు, ఆవాజ్ జిల్లా నాయకులు మహమ్మద్ రఫీ, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల అధ్యక్షులు వాడల నాగమోహన్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. పిడిఎఫ్, ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, కెవిపిఎస్, బీసీ సంఘం నాయకు లు వెంకటయ్య, కిషోర్, కృష్ణ, ఆంజనేయులు, ఎర్ర బాష, నూరుల్లా, భాస్కర్, ఇస్మాయిల్, మదార్ వలి, సుబ్బయ్య, సుధాకర్, మహమ్మద్‌షా, ఖాదర్ వలి, నాగేశ్వరరావు, శివుడు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి:** ప్రజా సమస్యలపై గళ గళం ఎత్తే పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపించాలని ఎపి వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ ఓటర్లను కోరారు. మండలంలోని ఎదురుపాడు, జడ్డువారిపల్లి, కొక్కెరంచ, నాగలపల్లి గ్రామాల్లో పిడిఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థులకు మద్దతుగా వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలిలో పిడిఎఫ్ సభ్యులు అటు అధికార పక్షానికి గాని ఇటువంటి ప్రతిపక్షానికి గాని కొమ్ము కాయకుండా ప్రజల వైపు నిలబడి ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం జరుగుతుందన్నారు. **బేతంచర్ల:** ఉద్యమకారుడైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలం సిపిఎం మండల కార్యదర్శి ఆర్ ఈశ్వరయ్య, పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎల్లయ్య అభ్యర్థించారు. మండల పరిధిలోని బుగ్గాన పల్లె గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు వై ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. సిపిఎం నాయకులు జికె సుధాకర్, సురేంద్ర, హరి, రాజు, సంజీవ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. **పగిద్యాల :** పిడిఎఫ్ అభ్యర్థులు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా వ్యకాస అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు ఓటర్లను కోరారు. పగిద్యాల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్లో, ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. వైసిపి, టిడిపిలకు బుద్ధి చెప్పాలంటే పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని కోరారు. వ్యకాస జిల్లా నాయకులు పక్కీర్‌సాహెబ్, కెవిపిఎస్ నాయకురాలు ఉశేనమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు: ప్రచారం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు


వెలుగోడు : మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు


కొత్తపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

వేంపెంటకు వెళ్లాలంటే నరకం

వేంపెంట మీదుగా నంద్యాల జిల్లాకు నిత్యం వాహనాలు
నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాని


గుంతలు పడిన రోడ్డు

ప్రజాశక్తి - పాములపాడు

రోడ్డు మార్గాలు బాగుంటేనే పట్టణాలకు సులభంగా ప్రయాణం చేందుకు, అత్యవసర పరిస్థితుల్లో గర్భిణుల విషయంలో మరింత వేగంగా హాస్పిటల్ చేరుకోవాలంటే రోడ్డు బాగుంటేనే సులభంగా చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. కానీ వేంపెంట, బానకచర్ల గ్రామాల ప్రజలకు ఏదైనా అత్యవసరం వచ్చినప్పుడైనా నిత్యం వాహనాలు తమ అవసరాల కోసం తిరిగేందుకు నరకం చూసే సంఘటన చోటుచేసుకుని ఉంది. పాములపాడు మండలంలోని ప్రధాన రహదారి కేట్ రోడ్డు నుండి భానుముక్కల టర్నింగ్ నుండి బానకచర్ల గ్రామం మీదుగా వేంపెంట వరకు 6.5 కిలోమీటర్ల రోడ్డు గుంతలు పడి ప్రయాణికులకు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. గత రెండు, మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉండడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్‌కి వెళ్లాలంటే మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. రాత్రివేళ వెళ్లే వాహనదారులు ఈ రోడ్డు గుండా ప్రమాదాలకు గురైన పరిస్థితి కూడా ఉంది. ఈ మధ్యకాలంలో నంద్యాల జిల్లా వేరు కావడంతో పాములపాడు మండలాలకు చెందిన వాహనాలు నందికొట్కూరు నుండి వెళ్లే వాహనాలు నంద్యాల జిల్లాకు వెళ్లాలంటే అంతేకాకుండా మహానంది తిరుపతికి వెళ్లే వాహనాలు సైతం ఆత్మకూరు మీదుగా వెళ్లకుండా వేంపెంట, వెలుగోడు మీదుగా నంద్యాలకు వెళ్లేందుకు ఈ రోడ్డు షార్ట్ కట్ (దగ్గర) కావడంతో వాహన రద్దీ పెరిగింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు గుంతలు పడడంతో ద్విచక్ర వాహనదారులు, వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. బిటి రోడ్డు వేసేందుకు నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడం పై ప్రజలు అసహనం వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డును త్వరగతిని పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.


గుంతల పడిన రోడ్డుపై ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

త్వరలోనే బీటీ రోడ్డు నిర్మాణం

- పిఆర్ శాఖ రాఘవేంద్ర ప్రసాద్

టర్నింగ్ నుండి వేంపెంట వరకు 6.5 కిలోమీటర్లకు రూ. 1,0059,000లు బిటి రోడ్డుకు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ త్వరలోనే రోడ్డు నిర్మాణం పనులు స్టార్ట్ చేయనున్నారు. రోడ్డును పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొత్తపల్లి

త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి మద్దతుదారుల గెలుపు కోసం వైసిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, పింఛన్ పంపిణీలో గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు తప్పని సరిగా పాల్గొనాలని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో జగనన్న కన్వీనర్స్ సిస్టమ్ మండల ఇన్చార్జి జిఎండి రఫీ ఆధ్వర్యంలో మండల నాయకులకు, కార్యకర్తలకు గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త మొదలుకొని ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలన్నారు. అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయాలకు ప్రతి ఒక్కరు సమిష్టితో కృషి చేయాలని సూచించారు. వైసిపి గ్రాడ్యుయేషన్ అభ్యర్థి వెన్నపూస రవీంద్రనాథ్ రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, కలుబండి మారెన్న, నక్క విజయకుమార్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, వైసిపి నాయకులు సాయిరాం, ప్రసాద్, సుబ్బన్న, ఓబులేసు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ అభ్యర్థుల కరపత్రాన్ని చూపిస్తున్న ఎమ్మెల్యే

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. సోమవారం డోన్ పట్టణం లోని ఫ్లై ఓవర్ కింద ఏర్పాటు చేసుకున్న షాపులను ఆయన పరిశీలించారు. అలాగే చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని ప్రజలకు సూచించారు. ఫ్లై ఓవర్ కింద ఏర్పాటు చేసుకున్న దుకాణ యజమానులు వారికి కేటాయించిన స్థలాల్లో మాత్రమే ఏర్పాటు చేసుకొని ముందుకు రాకుండా ఉండాలన్నారు. పార్కింగ్ స్థలంలో మాత్రమే ప్రజలు పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. దుకాణ దారులు ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని మున్సిపాలిటీకి సంబంధించిన వాటిలో చెత్త వేయాలని సూచించారు.


చెత్తను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

సబ్ ప్లాన్ ప్రకారం నిధులు కేటాయించాలి : ఆవాజ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సబ్ ప్లాన్ ప్రకారం నిధులు కేటాయించాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిధులు కేటాయించి ఆ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్, వైస్ చైర్మన్ లను కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మౌలిక సదుపాయాలు కల్పించడంలో దృష్టి సారించడం లేదన్నారు.

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించండి : టిడిపి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కోరారు. సోమవారం పట్టభద్రుల ఓటర్లతో వారు సమావేశమయ్యారు. స్థానిక అనంత రామ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డితో కలిసి ఆమె పట్టభద్రులతో మాట్లాడారు. పట్టభద్రుల టిడిపి అభ్యర్థిగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బరిలో ఉన్నారని ఆయనకు మద్దతు పలకాలని ఆమె అన్నారు. టిడిపితోనే పట్టభద్రుల సమస్యల పరిష్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ బాష, నాగాంజనేయులు, అనంత విద్యాసంస్థల అధినేత అనంతరామ సుబ్బారెడ్డి, పట్టభద్రులు పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవరామ్ దంపతులు తాలుకా టిడిపి యువ నాయకులు జగత్ విఖ్యాత్ రెడ్డి లు బుడగ జంగాల కాలనీలోని జంబులాపరమేశ్వరి దేవిని దర్శించుకున్నారు. **నంద్యాల కలెక్టరేట్** : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఎమ్మార్వో కార్యలయము, సబ్ రిజస్టర్, సబ్ ట్రెజరి, తెలుగు గంగ, కేసీ కెనాల్, మైనర్ ఇరిగేషన్ కార్యలయము, ఎస్ ఆర్ బీసీ, తాలూకా, 2 టౌన్ పోలీస్ స్టేషన్ల నందు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, నాగార్జున, వలీ, జైనాబీ, శ్రీదేవి, కొండారెడ్డి, వినయ్, బాస్కరరెడ్డి, తెలుగు దేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నాయకులు కోరారు. సోమవారం చాగలమర్రి పట్టణంలో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మద్దతుగా టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాష, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి ల ఆధ్వర్యంలో స్థానిక అజీం పబ్లిక్ స్కూల్,జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాల,సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలతో పాటు పట్టణంలోని పట్టభద్రులను కలసి ప్రచారం. నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరం రెడ్డి బాస్కర్ రెడ్డి,అజీం,ఇర్షాద్,గఫార్,శేఖర్, శ్యాబుల్, బషీర్ తదితరులు పాల్గొన్నారు. **సిరివెళ్ల :** టిడిపి తరపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఆళ్లగడ్డ ఇన్చార్జి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఎర్రగుంట్ల గ్రామంలో మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు పుల్లారెడ్డి, జయరాం రెడ్డి, శీలం ప్రసాద్, స్థానిక సంస్థల ఇండిపెండెంట్ అభ్యర్థి భూమా వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.





గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : డిఇ

ప్రజాశక్తి - చాగలమర్రి

నియోజకవర్గంలో 'కుడా' పథకం కింద మంజూరైన గ్రామాల్లో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ఉగాది నాటికి స్లాబ్ వరకు వేసిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని హౌసింగ్ డిఈ నాగరాజు తెలిపారు. సోమవారం పెద్దబోధనం,చాగలమర్రి గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మించుకుం టున్న గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిఈ మాట్లాడుతూ జగనన్న లేఔట్ లో గృహ నిర్మాణాల పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. పొదుపు గ్రూపుల ద్వారా వ్యక్తిగతంగా స్లాబ్ వరకు వేసుకున్నవారికి రూ.50 వేలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణాల పనులు పూర్తయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడీఓ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ షఫీవుల్లా, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

మహిళ అదృశ్యం కేసు నమోదు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన సుమిత్ర(33) అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామిరెడ్డి సోమవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ వీరాపురం గ్రామానికి చెందిన బిజినేముల వెంకట లక్ష్మమ్మ కూతురు సుమిత్ర (33) అదశ్యమైనట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. సుమిత్ర భర్తతో మనస్పర్ధలు ఏర్పడి అవ్వ గారి ఊరైన నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో నివాసం ఉన్నట్లు తెలిపారు. ఈనెల 7న పుట్టిన ఊరు మీరాపురంలో దేవర కోసం వచ్చిందని, అనంతరం ఈనెల 11న పెద్ద కొట్టాల గ్రామానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయిందన్నారు. అయితే పెద్ద కొట్టాలకి వెళ్లకపోవడంతో బంధువుల ఇండ్ల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికినా లేకపోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - శిరివెళ్ల

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కర్నూలు జిల్లా వాష్ కో ఆర్డినేటర్ షణ్ముఖ పేర్కొన్నారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 'నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత' అంశాలపై ఎపిఎంఎఎస్ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలపై ప్రజల్లో అవగాహన త్వరితగతిన కలగాలని, కచ్చితంగా ఆరోగ్య అలవాట్లు పాటించాలన్నారు. కార్యక్రమంలో సిసిలు, అకౌంటెంట్, విఒఏలు, విఒఒబిలు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - బేతంచెర్ల

డోన్ నియోజకవర్గంలో ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మూడు మండలాలలో శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సమస్య పరిష్కారానికి గోరుకల్లు రిజర్వాయర్ నుండి రూ. 330 కోట్లతో చేపడుతున్న పైపు లైన్ నిర్మాణ పనులను నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలం రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో డోన్ నియోజకవర్గంలోని మూడు మండలాల ప్రజల దాహార్తిని తీర్చడానికి కోట్ల రూపాయలను ప్రభుత్వ నుండి విడుదల చేయించి పనులను అత్యంత వేగంగా చేయించడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తయితే డోను బేతంచెర్ల ప్యాపిలి ప్రజల దాహార్తి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

లయన్స్ సేవలు మరింత విస్తృతం చేయాలి

- లయన్స్ గవర్నర్ రామచంద్ర ప్రకాష్

ప్రజాశక్తి - నంద్యాల

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయాలని, ముఖ్యంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని లయన్స్ గవర్నర్ రామచంద్ర ప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక బాలాజీ కళ్యాణమండపంలో సోమవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గౌరవ అతిథులు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడారు. నంద్యాలలో లయన్స్ క్లబ్ గత 50 సంవత్సరాలు పైగా చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా సేవా కార్యక్రమాల్ని నిర్వహించాలని కోరారు. లయన్స్ క్లబ్ నంద్యాల కార్యదర్శి లయన్ కూరా ప్రసాద్ తండ్రి శ్రీనివాస్ స్వర్గధామం అభివృద్ధికి రూ.30 వేలు విరాళంగా గవర్నర్ చేతుల మీదుగా అందించారు. కార్యదర్శి కూర ప్రసాద్, కోశాధికారి రత్న కుమార్ గత సంవత్సర కాలంగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నివేదిక సమర్పించారు. సభ ప్రారంభంలో లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రాంతీయ చైర్మన్ కసెట్టి చంద్రశేఖర్, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు శ్రీకాంత్ రవి ప్రకాష్ భవనాసి నాగ మహేష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

కర్నూలు జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం ఆధ్వర్యంలో జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల ముగింపు ఉత్సవంలో లయన్స్ జిల్లా గవర్నర్ రామచంద్ర ప్రకాష్, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా కరాటే సంఘం కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ కరాటే క్రీడ వలన బాలలలో శారీరక దారుఢ్యం ఆత్మస్థైర్యం ఇనుమడిస్తాయని ఆత్మవిశ్వాసం మెరుగవుతుందని, క్రమశిక్షణ ఏకాగ్రత పెరుగుతాయని చెప్పారు. తద్వారా వారు చదువులో కూడా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బాలకృష్ణ, రంగస్వామి, రాంబాబు, పవన్, వెంకట సుబ్బయ్య, జోత్స్న, తరుణ్, లాల్ తరుణ్, రామాంజనేయులు, హరిబాబు, రవిచంద్ర, రామకృష్ణ, రాజశేఖర్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


కరాటే విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రముఖులు

సజ్జలను కలిసిన చల్లా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి సోమవారం విజయవాడలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. బనగానపల్లె నియోజక వర్గంలోని పార్టీ పరిస్థి తులపై చర్చ కొనసాగినట్లు తెలిసింది. నియోజక వర్గంలో పార్టీ అభి వృద్ధి కోసం, సిఎం ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తానని ఆమె తెలిపినట్లు వివరించారు.


సజ్జల రామకష్ణారెడ్డి ని కలిసిన చల్లా శ్రీలక్ష్మి

హజ్ యాత్రపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని పాత మసీద్ ఆవరణంలో మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ ఆధ్వర్యంలో హజ్ యాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమతుల్ ఉలుమ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఖాజీ అబ్దుల్ మజీద్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఆర్థిక, ఆరోగ్యం కలిగిన ప్రతి ముస్లిం తప్పనిసరిగా హజ్ చేయలన్నారు. యవ్వనంలోనే హజ్ చేయడం ఉత్తమం అన్నారు.

ఘనంగా విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను (సైన్స్ పోస్టర్స్) ఫిజిక్స్ విభాగం సోమవారం నిర్వహించారు. విద్యార్థులు వేసిన పెయింటింగులను అధ్యాపకులు, వివిధ భాగాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తిలకించారు. ఫిజిక్స్ విభాగాధిపతి ఉమామహేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సైన్స్‌లో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. **అవుకు :** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు ప్రదర్శించిన పని విద్యా ప్రదర్శన అద్భుతమని మండల విద్యాధికారి శ్రీధర్ రావు అన్నారు. పాఠశాలలో నిర్వహించిన పని విద్యా ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 6, 7, 8, 9వ తరగతి విద్యార్థినీలు పనికిరాని వస్తువులైన న్యూస్ పేపర్, అగ్గి పుల్లలు, ఐస్ పుల్లలు, సిడిలతో స్కూలు నమూ నా, ఇంటి నమూనా, ఆర్చీలు, బుట్టలు తదితర వాటిని అందంగా తయారు చేసి ప్రదర్శన చేయడం చాలా సంతో షమని అన్నారు. విద్యార్థులతో ఈ వస్తువులు తయారు చేయించిన టీచర్ విజయ కుమార్‌ని ప్రత్యేకంగా అభినం దించారు. హెచ్‌ఎంలు సత్యనారాయణ హెగ్డే, సుబ్రహ్మ ణ్యం, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాలుంబి, వైస్ చైర్మన్ వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం లేకపోతే చర్యలు

- నిర్వహకులపై ఎంఇఒ ఆగ్రహం

ప్రజాశక్తి - పగిద్యాల

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టకపోతే చర్యలు తప్పవని ఎంఇఒ సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం వారు పగిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. వెజిటేబుల్ రైస్ చేయకుండా పలావ్ చేయడంతో వంట నిర్వహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి తప్పు మరల జరగకుండా చూసుకోవాలని, లేనిఎడల చర్యలు తప్పవన్నారు. ప్రతి విద్యార్థి భోజనం చేసే విధంగా చూడాలని, విద్యార్థులు నీడలో భోజనాలు చేసే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఒ సుభాన్, ఎపిఎం

దళితులకు భూములు కేటాయించాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - బేతంచర్ల

భూమిలేని నిరుపేదలైన దళితులకు రాష్ట్ర ప్రభుత్వం భూములను పంచే విధంగా చర్యలు చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందిమడుగుల టిఎం రమేష్ మాదిగ, నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం నాడు ఎంఆర్‌పిఎస్ డోన్ నియోజకవర్గ ఇన్చార్జి సత్యం మాదిగ, బేతంచెర్ల మండలం అధ్యక్షుడు మాధవస్వామి మాదిగ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అంతకుముందు ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మాదాపురం గిడ్డయ్య మాదిగ, వెల్దుర్తి మండలం అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అక్కడి నుండి పట్టణ పురవీధుల గుండా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులు భూములు లేక వారి పిల్లలను చదివించుకోలేక, ఆర్థికంగా వెనకబడి, కులవృక్షతకు గురవు తూ.. ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతూ జీవనం సాగిస్తు న్నారన్నారు. దీనిపై ప్రభుత్వము దృష్టికి ఎమ్మార్పీఎస్ ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవడం బాధాకరమ న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జస్టిస్ పుల్లయ్య కమిషన్ సిఫారసుల మేరకు భూమిలేని దళితులకు భూములు పంచి, ఆర్థికంగా, రాజకీయంగా, అభివృద్ధి చెందడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. అనంతరం బేతంచెర్ల మండలం తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మద్ది లేటి మాదిగ, రాము మాదిగ, ఎల్లరాజు మాదిగ, గుటిపల్లె రాము మాదిగ, కృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఫిజియోథెరపీతో ఒంటినొప్పులు మాయం

ప్రజాశక్తి - రుద్రవరం

ఫిజియోథెరపీ వైద్యం ద్వారా ఒంటినొప్పులను దూరం చేయవచ్చని ఫిజియోథెరపీ నిపుణులు రమేష్, మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం లో వెలుగు సిబ్బంది, వివోఏలకు ఫిజియోథెరపీ వైద్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒంటినొప్పులకు ఎక్కువగా పెయిన్ కిల్లర్స్ మందులను వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తుందన్నారు. ఫిజియోథెరపీ ద్వారా మోకాళ్లు, నడుము, తల వంటి నొప్పులను దూరం చేసుకోవచ్చన్నారు. వెలుగు ఎపిఎం ప్రసాద్, వెలుగు సిసిలు పబ్బతి పుల్లయ్య, దేవానందం, పుల్లయ్య, హాజరయ్య, చంద్రపాల్, ఆయా గ్రామాల వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

శ్యామలతో విద్యావ్యవస్థలో మార్పు : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యావ్యవస్థలో సమూల మార్పు డాక్టర్ డాక్టర్ శ్యామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డితో సాధ్యమమని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ స్వామి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయుల ఇండ్ల వద్దకు వెళ్లి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ శ్యామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించా రు. కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులు లింగ మయ్య, రాష్ట్ర కౌన్సిలర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

100 శాతం పొదుపు రుణాలను కట్టించాలి : ఎపిఎం

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామాలలోని పొదుపు మహిళలు ఉన్నతి, సిఐఎఫ్, శ్రీనిధి ద్వారా తీసుకున్న అప్పులను 100 శాతం చెల్లించేందుకు కృషి చేయాలని విబికేలకు ఏపీఎం అనురాధ కోరారు. ఐకెపి కార్యాలయం నందు విలేజ్ బుక్ కీపర్‌ల సమావేశం నిర్వహించారు. విబికేలకు పలు సూచనలు చేశారు. పొదుపు సంఘాల మీటింగ్‌లను నెలనెల తప్పనిసరిగా మొబైల్ బుక్ కీపింగ్ చేయాలన్నారు. ప్రతి గ్రూపు ఏ గ్రేడ్‌లో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ మధు, శేఖర్, సీసీలు మనోహర్, నాగమణి, కేశవరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎపిఎం